

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు 26 ఏళ్ల పాటు అమల్లో వున్నాయంటే దానికి కారణం తెలుగుదేశమే. నాడు బీసీ సబ్‌ప్లాన్ తెచ్చాం. బీసీ జనగణన కోరుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



## ఆపన్నుల విన్నపాలు వింటూ..

మహిళలు, దళితులు తదితర వర్గాలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్న నారా లోకేష్ పాదయాత్ర

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు స్పందన అంతకంతకూ అధికమవుతోంది. పాదయాత్రలో అన్నివర్గాల ప్రజలు పాల్గొంటున్నారు. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా యువగళం ఒక జనప్రవాహంలా సాగుతోంది. ప్రతిచోటా మహిళలు లోకేష్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. యువకులు, విద్యార్థులు ఎదురేగి తోడ్కొని వస్తున్నారు. రైతులు, గృహిణులు, చేతివృత్తిదారులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. పెరిగిన నిత్యవసరాలు, గ్యాస్, విద్యుత్, బస్ చార్జీలతో తమ జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యాయంటూ లోకేష్‌కు విన్నవించుకుంటున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా వింటూ వారికి తగిన హామీలు ఇస్తూ లోకేష్ ముందుకు సాగుతున్నారు. లోకేష్ వారితో మాట్లాడుతున్న తీరు, ఇస్తున్న భరోసా, వారికి ఎంతో సాంత్వన చేకూరుస్తున్నాయి. వారిలో భవిష్యత్‌పై ఆశలు మళ్ళీ మొగ్గ తొడిగేందుకు ఆస్కారం ఏర్పడింది. పార్టీ శ్రేణులు లోకేషను వెన్నంటే వుంటున్నాయి. అధికార పార్టీకి చెందిన వారు తమను ఏవిధంగా వేధింపులకు గురిచేస్తున్నదీ, అక్రమంగా కేసులు బనాయిస్తున్నదీ వివిధ వర్గాల వారు లోకేష్‌కు వివరిస్తున్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే అక్రమంగా బనాయించిన కేసులు అన్నింటినీ రద్దుచేయటం జరుగుతుందని లోకేశ్ వారందరికి భరోసా ఇస్తున్నారు. లోకేష హామీలలో చిత్తశుద్ధిని, విశ్వసనీయతను దృష్టిలో వుంచుకొని, ప్రజాసమస్యలపై మరింత చురుగ్గా, ధైర్యంగా పోరాడేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం అవుతున్నాయి. భద్రతా వలయాన్ని సైతం దాటుకుంటూ ముందుకు వెళ్ళి ప్రజలతో లోకేష్ సన్నిహితంగా వ్యవహరిస్తున్నారు. లోకేష పాదయాత్ర అన్నివర్గాలలో ఆలోచన రేకెత్తించేదిగా కొనసాగుతున్నది.

# అసమర్థ ముఖ్యమంత్రితో రాష్ట్రానికి అన్యాయం

బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రాజెక్టులకు ఆశించిన కేటాయింపులు లేకపోవడం నిరుత్సాహాన్ని కలిగించిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. కర్నాటకలో కరువు ప్రాంతాల కోసం కేంద్ర బడ్జెట్లో రూ.5300 కోట్లు కేటాయించారని, అయితే విభజన చట్టం ప్రకారం ఎపిలో 7 వెనుకబడిన జిల్లాలకు ప్యాకేజీ ఇవ్వాల్సి ఉన్నా, వాటిని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు, విభజన హామీల అమలు, రాజధాని నిర్మాణానికి నిధులు సాధించడంలో వైఎస్ జగన్ ప్రభుత్వం అసమర్థతను కనబరచిందని చంద్రబాబు నాయుడు అన్నారు. విభజన హామీల అమలుకు ఇదే చివరి బడ్జెట్ అని, ఈ బడ్జెట్‌లో కూడా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని టీడీపీ అధినేత అన్నారు. అధికార పార్టీకి 31 మంది ఎంపీలు ఉండి ఏం సాధించారని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రాజెక్టులు, నిధుల కేటాయింపుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడంలో సీఎం జగన్, వైసీపీ ఎంపీలు పూర్తిగా విఫలం అయ్యారని



అన్నారు. సొంత కేసులు, స్వప్రయోజనాలకు మాత్రమే వైసీపీ ఎంపీలు కట్టుబడి ఉన్నారని మరోసారి రుజువైందని చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు.

**కేంద్ర బడ్జెట్ కు ప్రశంస**

కేంద్రం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధి లక్ష్యం సాధించేలా ఉందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 2014లో ప్రపంచంలో 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ, ఇప్పుడు 5వ స్థానంలోకి రావడం గొప్ప విషయం అని చంద్రబాబు నాయుడు అన్నారు. నేటి బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయం రూ.13.7 లక్షల కోట్లు కేటాయించడం సానుకూలం అని అన్నారు. వచ్చే 25 ఏళ్లకు, అంటే 2047 లక్ష్యంగా పథకాలు, కార్యక్రమాల రూపకల్పన దిశగా ఆలోచనలు చేయడాన్ని చంద్రబాబు స్వాగతించారు. విజన్- 2047 ద్వారా ప్రపంచ అగ్రగామిగా భారత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో మాక్రో లెవల్ ప్రణాళికలు- మైక్రో లెవల్ అమలు ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. రైతులకు ప్రోత్సాహకంగా రూ.20 లక్షల కోట్లు వ్యవసాయ రుణాలు, పీఎం ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణం కోసం రూ.79 వేల కోట్లు, ఆక్వారంగానికి రూ.6 వేల కోట్లు కేటాయించడాన్ని

మిగతా మూడో పేజీలో




## ఎస్సీ పథకాలను పునరుద్ధరిస్తాం

గతంలో ఎస్సీలకు అమలైన పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని, దళితులకు అండగా నిలబడింది, న్యాయం చేసింది టిడిపినే అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. దళితులు అభివృద్ధి చెందాలంటే సైకో పోవాలి, సైకిల్ రావాలని అన్నారు. ఎస్సీల భూములు లాక్కున్న దళిత ద్రోహి జగన్ అని, దళితులకు సంబంధించిన 27 పథకాలను జగన్ రద్దుచేశారని చెప్పారు. 2014-19 మధ్య టిడిపి హయాంలో 4 లక్షల మంది దళితులకు స్వయం ఉపాధి కల్పించామని, దళితులకు ఉద్యోగాలు తెచ్చి, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని అన్నారు. ఈ ప్రభుత్వంలో దళితులకు న్యాయం జరగదని, కేసులకు ఎవరూ భయపడకుండా ధైర్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు.

మిగతా మూడో పేజీలో



చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రశ్నించిన ఎస్సీలను హతమార్చడం న్యాయమా ?







**ఎస్సీ సామాజికవర్గీయులతో టిడిపి యువనేత నారా లోకేష్ ముఖాముఖి**

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం రామాపురం ఎమ్మోస్ ఆసుపత్రి సమీపంలోని క్యాంప్ సైట్ లో బుధవారం ఎస్సీ సామాజికవర్గీయులతో యువనేత ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ దళితులకు తొలినుంచి అండగా నిలబడింది టిడిపినే. ఎన్టీఆర్ హయాంలోనే దళితుల అభివృద్ధికి బీజం వేశారు. గురుకుల పాఠశాలలు తెచ్చి దళితులకు విద్యను దగ్గర చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక ఎస్సీలను ఆదుకునేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలు తెచ్చారు. దళితులు సొంతకాళ్లపై నిలబడాలనే ఉద్దేశంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఇచ్చారు. 2014-19 మధ్య 4లక్షల మంది దళితులకు స్వయం ఉపాధి కల్పించారు. దళితులు అభివృద్ధి చెందాలంటే సైకో పోవాలి. సైకిల్ రావాలి. ఎస్సీల భూములు లాక్కున్న దళిత ద్రోహి జగన్ రెడ్డి. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ మహిళలకు 45ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పి మోసం చేశాడు. దళితులకు సంబంధించిన 27 పథకాలను జగన్ రద్దుచేశారు. 2014-19 మధ్య టిడిపి హయాంలో 4లక్షల మంది దళితులకు స్వయం ఉపాధి కల్పించాం. దళితుడిని పార్లమెంట్ స్పీకర్ గా చేసింది చంద్రబాబు. దళిత మహిళ ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ గా చేశారు. నేను మంత్రిగా ఉన్న నా వ్యక్తిగత సిబ్బంది దళితులే. నేను మంత్రిగా ఉన్నపుడు దళిత వాడలను అభివృద్ధి చేయడంపై పూర్తి దృష్టి పెట్టాను. దళితవాడలో సీసీ రోడ్లు, ఎల్ఈడీ దీపాలు పెట్టించాను. దళితులు చైతన్యవంతులై జగన్ తరిమికొట్టేందుకు దళితులంతా చైతన్యవంతం కావాలి. టీడీపి అధికారంలోకి వచ్చాక దళితులకు ఉద్యోగాలు తెస్తాం...పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యతమాది. జగన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులకు న్యాయం జరుగదు. కేసులకు ఎవరూ భయపడకండి... కేసులతో మనల్ని ఏమీ చేయలేరు. మీ సమస్యలపై ధైర్యంగా పోరాడండి. నాపై 15కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ కేసు కూడా పెట్టారు.

**జగన్ సిఎం అయింది దళితులను హతమార్చడానికా?**

జగన్ సీఎం అయ్యాక దళితుల్ని చంపే కార్యక్రమం పెట్టుకున్నారనే అనుమానం కలుగుతోంది. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడు సుబ్రహ్మణ్యంను దారుణంగా చంపి, డోర్ డెలివరీ చేస్తే నేటికీ తనపై చర్యలు లేవు. అనంతబాబుకు బెయిల్ వస్తే..వైసీపీ వాళ్లు భారీ ఊరేగింపు చేశారు. వైసీపీ వాళ్లు దళిత డాక్టర్ల నుండి పేద వారి వరకు ఎవరినైనా ప్రశ్నిస్తే చంపేస్తున్నారు.వరప్రసాద్ అనే యువకుడు వైసీపీ నాయకుల ఇసుక అక్రమాలపై పోరాడినందుకు అతనికి పోలీసు స్టేషన్ లో గుండుకొట్టించారు. న్యాయం జరగలేదని రాష్ట్రపతికి లేఖ రాశారు. పుంగనూరులో దళిత యువకుడు ఓం ప్రతాప్ ను దారుణంగా చంపారు.చీరాలలో కిరణ్ ను మాస్కు పెట్టుకోలేదని నడివీధిలో చంపేశారు.కావలిలో కరుణాకర్ అనే దళిత యువకుడు చేపల చెరువులో చేపలు పడుతున్నాడనే కారణంతో అతన్ని మానసికంగా, ఆర్థికంగా హింసించి చంపేశారు. ఆ కుటుంబానికి మేం అండగా నిలబడ్డాం. ఈ ప్రభుత్వంలో దళితులకు న్యాయం జరుగదు. వైసీపీ పాలనలో దళితులకు తీరని అన్యాయం జరిగింది. ఏపీ చరిత్రలో మొదటిసారి దళితుల చేతుల్లో ఉన్న భూమి సంఖ్య తగ్గిందని దళిత ఉద్యమకారుడొకరు నాకు నివేదిక ఇచ్చారు. ఎస్సీల భూములను ఈ వైసీపీ వాళ్లు లాక్కున్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో మంత్రి నారాయణ స్వామి మారేపల్లి అనే గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ను దారుణంగా తొలగించారు. దీంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది.వైసీపీ వాళ్లు దళిత డాక్టర్ల నుండి పేద వారి వరకు ఎవరినైనా ప్రశ్నిస్తే చంపేస్తున్నారు. రమ్యను అత్యంత కిరాతకంగా చంపేస్తే దానిపై పోరాడేందుకు నేను వెళితే 12గంటలు నన్ను స్టేషన్ లో కూర్చోబెట్టి, 41ఏ నోటీసు ఇచ్చి ఇంటికి పంపారని లోకేష్ పేర్కొన్నారు.

**లోకేష్ ముఖాముఖిలో దళితుల అభిప్రాయాలు**

**సలోమీ మార్గరెట్:** పలమనేరు మున్సిపాలిటీ 14వ వార్డులో ఆశా వర్కర్ గా పనిచేస్తున్నాను. ఒంటరి మహిళను. ఎమ్మెల్యే మా ప్రాంతంలోకి వచ్చినప్పుడు నాకు ఏం సంక్షేమ పథకాలు వస్తున్నాయో అడిగారు. కేవలం పెన్షన్ మాత్రమే వస్తోందని చెప్పాను. నీకు విద్యాదీవెన వస్తుంది కదా అని ఎమ్మెల్యే అన్నారు. రావడం లేదని అన్నాను. నాకు ప్రభుత్వ ఇంటి స్థలం ఇవ్వడంలో ఎమ్మెల్యే చాలా వివక్ష చూపించారు. క్రమపద్ధతిలో ఇవ్వాల్సిన విధంగా స్థలం కేటాయించలేదు. ఊరి చివరిలో స్థలం ఇచ్చారు. దీన్ని నేను వ్యతిరేకించాను. దీంతో ఎవరో వైసీపీకి చెందిన ఆటో డ్రైవర్ నన్ను నువ్వు ప్రభుత్వ ఉద్యోగివి..ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడావంటూ నన్ను వేధించారు. డిఎంహెచ్ఓ కు నాపై ఫిర్యాదు చేశారు. నాకు మెమో లేకుండానే నన్ను ఉద్యోగంలో నుండి తొలగించారు. నేను సరిగా పనిచేయడంలేదని ఎమ్మెల్యే లెటర్ హెడ్ పై నాపై మెడికల్ ఆఫీసర్లకు ఫిర్యాదు చేశారు. నాకు వ్యతిరేకంగా డూప్లికేట్ సంతకాలు 15 తీసుకుని అక్రమంగా ఫిర్యాదు చేశారు. సంబంధం లేని కౌన్సిలర్లంతా సంతకాలు చేసి నా ఉద్యోగం తీయించారు. 265మంది కమ్యూనిటీ వాళ్లు సంతకాలు, ఫోన్ నంబర్లతో సహా వేసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి స్పందనలో అర్జీ పెడితే కలెక్టర్ నన్ను ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్లు కలెక్టర్ లెటర్ ను పట్టించుకోలేదు. చివరకు పెన్షన్ కూడా తీసేశారు.

**రవి:** ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని జగన్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నాడు. గతంలో చదువుకునే ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ ఇచ్చేవారు. ఇప్పుడు అమ్మఒడి పేరుతో ఒక్కరికే రూ.13వేలు ఇచ్చి సరిపెడుతున్నాడు. దళితులను మోసం చేస్తున్నాడు. నేనున్నానంటూ హామీలిచ్చాడు. 45సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని మోసం చేశాడు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నాడు. హత్యలు చేస్తున్నాడు. మీరు మాకు తోడుగా ఉండండి, రాష్ట్రంలోని దళితులంతా వచ్చే ఎన్నికల్లో మీతో ఉంటాం.

**సుబ్రహ్మణ్యం:** జగన్ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు గోల్ మాల్ అయ్యాయి. దళితుల డబ్బులన్నిటినీ నవరత్నాలకు మళ్లించి ద్రోహం చేశాడు. దళితులను డ్రైవర్ పోస్టుల నుండి టీడీపీ సబ్సిడీతో కార్లు ఇచ్చి ఓనర్లను చేసింది. జగన్ రెడ్డికి దళితులంటే గిట్టదు గనుకనే ఈ పథకాన్ని రద్దు చేశారు. దళితులకు చెందిన 27పథకాలను వైసీపీ రద్దు చేసింది. ఆర్థికాభివృద్ధి శూన్యం. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆ పథకాలన్నిటినీ పునరుద్ధరించాలి.

**హరినాథ్, కూరగాయల కొత్తపల్లి మండలం:** మాకు ఎన్టీఆర్ బావి ఇచ్చారు. దాని వల్ల 15ఎకరాలు సంపాదించగలిగాను. చంద్రబాబు పాలనలో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చారు. వైసీపీ పాలనలో ఇవన్నీ రద్దు చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక గత సంక్షేమాన్ని పునరుద్ధరించాలి. నన్ను జేసీబీ ఓనర్ ను చేశారు. నేను నేడు 10కుటుంబాలకు ఉపాధి ఇవ్వగలుగుతున్నాను.

గిరిబాబు, పలమనేరు: జగన్ ను సీఎం చేయడంలో మేం కీలకపాత్ర పోషించాం. మేం నేడు సిగ్గు పడుతున్నాం. పాలిచ్చే ఆవును కాదని, మమ్మల్ని తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లు అయ్యింది పరిస్థితి. జగన్ పాలనలో దళితులపై దాడి జరగని రోజు ఉందా అని వెతుక్కుంటున్నాం. మాకు రద్దు అయిన పథకాలన్నీ పునరుద్ధరించాలి.

**పునీత్, విద్యార్థి బొమ్మనపల్లి, గంగవరం మండలం:** నేను డిగ్రీ పూర్తిచేసి బెంగళూరు వెళ్లాను. నా తండ్రికి ఆరోగ్యం బాగోలేక స్వస్థలం వచ్చేశాను. ఉపాధి లేదు. మీరు అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలిప్పించండి.

హరిత, చింతమాకులపల్లి, వి.కోట మండలం: మేం టీడీపీ వాళ్లం అని సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదు. టీడీపీ పాలనలో ఇల్లు వచ్చింది. వైసీపీ పాలనలో మాకు ఏ సంక్షేమం రాలేదు. ఇల్లు అడిగినా ఇవ్వలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు సంక్షేమం అందించాలి.

మహేశ్వరి, చింతమాకుసపల్లి, వి.కోట మండలం: మేం టీడీపీలో ఉన్నామని మమ్మల్ని మండల సమాఖ్య అధ్యక్షురాలిగా 8సంవత్సరాలు ఉంటే, వైసీపీ వాళ్లు నన్ను తొలగించారు. అధికారంలోకి వచ్చాక నన్ను మీరే ఆదుకోవాలి.

**రఘు, సదమంతరం గ్రామం, వి.కోట మండలం:** నాకు భూమి కొనుగోలు పథకానికి నాకు నిధులు వచ్చాయి. అవి నాకు వచ్చే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చింది. నాకు చెందాల్సిన నిధులను నవరత్నాలకు మళ్లించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మాకు భూమి ఇప్పించాలి.

**నారప్ప, కేశవపల్లి గ్రామం:** సీఎల్ బావి నాకు ఇచ్చారు. టీడీపీ పాలనలో మరుగుదొడ్డి శాంక్షన్ అయితే దానికి సంబంధించిన డబ్బులు ఇవ్వలేదు. 85వేలు, 35వేలు నాకు సంబంధించినవి దోచుకున్నారు. ఎన్టీఆర్ నాకు సైకిల్ కూడా ఇచ్చారు. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే నన్ను ఓటు అడిగితే వేయనని చెప్పా. నాపై ఉద్దేశపూర్వకంగా కక్షతీర్చుకుంటున్నారు.

అనిల్: ఏపీఐఐసీ భూముల్లో మాకు భూమి వచ్చింది. మాకు గుట్టల్లో భూములు ఇస్తున్నారు. రెండు సార్లు నాకు ప్లాటు ఇచ్చారు రెండుసార్లు రద్దు చేశారు. నాకు పరిశ్రమ పెట్టుకునేందుకు లోన్లు ఇవ్వడం లేదు. మాకు ఎందుకు లోన్ ఇవ్వడం లేదని అడిగితే ఎస్సీ, ఎస్టీలు లోన్లు కట్టరని చెబుతున్నారు. నా సొంత డబ్బులతోనే పరిశ్రమ పెట్టుకున్నాను. స్కాలర్ షిప్ లు రావడం లేదు. చిత్తూరు జిల్లాలో లా కాలేజ ఒక్కటే ఉంది. ఆ జిల్లాలో మాస్ కాపీయింగ్ జరుగుతోంది. దానిపై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు. ఇండస్ట్రియల్ పాలసీ 35శాతం టీడీపీ తెస్తే..వైసీపీ 19శాతానికి తెచ్చారు. గంద్రాజుపల్లిని అభివృద్ధి చేయాలి. ఐటీ పరిశ్రమ పెట్టాలి.

**ప్రభుత్వటీచర్లపై జగన్ రెడ్డి కక్షగట్టారు!**

టిడిపి యువనేత లోకేషను కలిసిన ప్రభుత్వ టీచర్లు వేధింపులు తాళలేకపోతున్నామని ఆవేదన

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కక్షగట్టి తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రభుత్వ టీచర్లు ఆవేదన చెందారు. రామాపురం క్యాంప్ సైట్ లో యువనేత లోకేష్ ను ప్రభుత్వ టీచర్లు బుధవారం సాయంత్రం కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. లిక్కర్ షాపుల వద్ద కాపలా దగ్గర్నుంచి ఫేస్ డిటెక్షన్ వరకు రకరకాల నిబంధనలు పెట్టి మమ్మల్ని తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దుచేస్తానని చెప్పి ఆ పనిచేయకపోగా మా పిఎఫ్ డబ్బులు సైతం లాక్కున్నాడు. విద్యార్థులకు పాఠాలు చెప్పుకోనీయకుండా రకరకాల పనులుచేస్తూ తీవ్ర ఇబ్బందుల పాల్జేస్తున్నారు. మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమని అడగడంవల్లే జగన్మోహన్ రెడ్డి మాపై కక్ష గట్టారు. ప్రభుత్వ అసమర్థతకు మమ్మల్ని దోషులుగా చిత్రీకరిస్తూ అవమానాల పాల్జేస్తున్నారు. మాకు న్యాయం చేసేందుకు మీ వంతు సహకారం అందించాలని లోకేష్ కు విన్నవించారు.

**టీచర్లతో యువనేత లోకేష్ మాట్లాడుతూ**

భావిభారత పౌరులను తయారుచేసే ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్షగట్టింది. టీచర్లు తమ హక్కుల కోసం చేసే న్యాయమైన పోరాటానికి టిడిపి అండగా నిలుస్తుంది. ఉపాధ్యాయులచే మద్యాన్ని అమ్మించిన హీన చరిత్ర జగన్ ది. కరోనాతో దాదాపు 1500 మంది ఉపాధ్యాయులు చనిపోతే ఆదుకోలేదు. పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు హామీని చేయమని ప్రశ్నించినందుకు కక్షసాధింపు చర్యలు చేపట్టారు. జగన్ కి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని కుట్ర పూరితంగా బయోమెట్రిక్ , యాప్ లు ఏర్పాటుచేశారు. దాదాపు 50 వేల ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకుండా పనివత్తిడి పెంచుతున్నారు. నాడు-నేడు అక్రమాలకు టీచర్లను బలిపశువులు చేస్తున్నారు. 3,4,5 తరగతుల విలీనం పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నుంచి రుణం పొందేందుకు ఉపాధ్యాయ నియమకం చేపటట్టని చెప్పిన ఏకైక వ్యక్తి జగన్ అని లోకేష్ పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిశీలిస్తామని భరోసా ఇచ్చారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపిలో తమకు భవిష్యత్ లేదని పార్టీ సొంత ఎమ్మెల్యేలే బాహాటంగా అనడం విడ్డూరం. ఇప్పటికే పక్కదారులు చూసుకుంటున్నారు. ఇదీ వైసిపి నేతల ప్రస్తుత పరిస్థితి.
-నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం ఎమ్మెల్యే



## అభివృద్ధి చేయలేకపోయం అంటూ వైసిపి ఎమ్మెల్యేలే ప్రకటన:నిమ్మకాయల

వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామాభివృద్ధి కుంటుపడింది. సొంత వైసిపి ఎమ్మెల్యేలే గ్రామాల్లో రోడ్లు వేయించ లేకపోయాం. మంచినీటి సదుపాయం కల్పించలేక పోయాం. డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని బాహాటంగా వ్యక్తం చేసిన నలుగురు ఎమ్మెల్యేలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడానికి సిద్ధపడటం చూస్తుంటే వైసిపి ప్రభుత్వ పరిస్థితి అర్థమవుతున్నది. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప విలేకరులతో మాట్లాడుతూ, ఇదే పరిస్థితి కొనసాగితే చాలా మంది ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి వేరొక పార్టీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గాలకు అభివృద్ధి నిధులు కేటాయించక పోవడంతో అభివృద్ధి కుంటుపడింది. ప్రభుత్వం వైసిపి ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేస్తుంది. ప్రజలు కూడా ఈ ప్రభుత్వం విధానాలతో విసుగు చెందారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కుంటుపడిపోయాయి. ఏలేరు ఆధునీ కరణ పనులు ఎక్కడ గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. రైతులు తమ పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకునే పరిస్థితి లేదు. టిడిపి ఖచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అధికారుల్లో కూడా మార్పు వచ్చింది.

## రథోత్సవంలో ఎమ్మెల్యే దంపతుల కారును అడ్డగించిన గ్రామస్తులు

గొల్లల మామిడాడ సూర్య భగవానుని రథోత్సవంకు హాజరైన అనపర్తి ఎమ్మెల్యే దంపతులకు చుక్కెదురైంది. గుండాటకు పర్మిషన్ ఇప్పించాలంటూ అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని గ్రామస్తులు ముట్టడించారు. ఎమ్మెల్యే ప్రజలకు ఎంత నచ్చ చెప్పాలని చూసిన ససేమిరా అన్నారు. దీంతో విసుగుచెందిన ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వెళ్లిపోయేందుకు ప్రయత్నించగా. గ్రామస్తులు మరింత రెచ్చిపోయారు. ఎమ్మెల్యే కారును అడ్డగించి ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి కారుకు లైన్ క్లియర్ చేసి పోలీస్ బందోబస్తుతో ఎమ్మెల్యేను ఇంటికి పంపించారు.

## జయమంగళ కారును ఢీకొన్న కేసులో నిందితుడు అరెస్టు

మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకట రమణ కారు ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందేనని కైకలూరు రూరల్ సీఐ వైవీవీఎల్ నాయుడు తెలిపారు. కైకలూరు పోలీసుస్టేషన్లో విలేకర్లతో మాట్లాడారు. కైకలూరు మండలం పెంచికలమర్రు గ్రామానికి చెందిన జయ మంగళ ఉపేంద్ర అనే వ్యక్తి తన బొలెరా ట్రక్కు వ్యానులో మండవల్లి మండలం నుచ్చుమిల్లి నుంచి చేపలను ఆకివీడుకు తరలిస్తుండగా ఆలపాడు ఫ్లై ఓవర్ వద్ద వ్యాన్ వెనుకభాగం మాజీ ఎమ్మెల్యే కారుకు తగిలిందన్నారు. సీసీ టీవీల ఫుటేజి ఆధారంగా ఢీకొట్టిన వాహనాన్ని గుర్తించామ న్నారు. కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్టు తెలిపారు.

## జగన్ పాలన పిచ్చోడి చేతిలో రాయి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభివర్ణించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి ఢిల్లీలో విశాఖపట్నం రాజధానిగా చెబుతూ చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజధానిపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పును ఇవ్వడం ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో న్యాయస్థానాలను ఉల్లం ఘించి ప్రకటనలు చేయడం దుర్మార్గం అన్నారు.

## దత్తత గ్రామాన్నే అభివృద్ధి చేయలేదు!

- ప్రతిపక్ష పార్టీ నేతలపై కేసులు పెట్టడమే సరిపోయింది
- ఉరదాల్లపాలెంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికిలో ఆరిమిల్లి



ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తెలుగుదేశం పార్టీ తణుకు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అత్తిలి మండలం ఉరదాల్లపాలెం గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటుగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏర్పడిన ఇబ్బందులను తెలుసుకోవడం జరిగిం దన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా దత్తత తీసుకున్న గ్రామాన్ని చిత్తశు ద్ధితో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు దువ్వ గ్రామాన్ని దత్త తీసుకుని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఈరోజుకి కూడా అక్కడ ప్రజలందరూ కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి జరిగిందో గుర్తిస్తున్నారని అన్నారు. దత్తత గ్రామాన్ని అభివృద్ధి చేయలేనివారు వారు నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారు అని ప్రశ్నించారు. మండలంలో అత్తిలి పోలీస్ స్టేషన్లో అధికార పార్టీ నుంచి ఎక్కువగా ప్రతిపక్ష పార్టీల మీద అత్యధికంగా కేసులు పెట్టిన గ్రామం ఏదైనా ఉందంటే అది ఉరదాళ్ల పాలెం గ్రామమని అన్నారు. అధికారం శాశ్వతం కాదు రేపు మీకు ఇదే గతి పడుతుందని సందర్భంగా ఇక్కడ నాయకులను హెచ్చరించారు.కార్య క్రమంలో ఆనాలా ఆదినారాయణ, బొబ్బిలి మోహన్, దాసం బాబ్జి, కుసంపూడి శ్రీనివాస్, కాసుల చిన్న, నక్కా సుబ్బారావు, బొర్రా నాగరాజు,ఆల్తి సత్యనారాయణ, పుతినిడి శ్రీనివాస్, మాజీ ఏయంసి చైర్మన్ పోలేసేట్టి చంటి, దిరిసాల ప్రభాకర్, పోలేసేట్టి చందు, తేలి దిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని విశాఖ అనడం విడ్డూరం: బడేటి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి చంటి

ఆంధ్రప్రదేశ్‌కు మూడు రాజధానుల అంశం సుప్రీంకోర్టులో విచారణలో ఉండగా రాష్ట్ర రాజధానిని విశాఖపట్నంకు మారుస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి చంటి విమర్శించారు. ఏలూరులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజధాని విషయంలో రాష్ట్ర హైకోర్టు తీర్పు అమల్లో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఇంత బాధ్యతారాహిత్యంగా ప్రకటన చేయటం ఆయన హిట్లర్ మనస్తత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని ధ్వజమెత్తారు. ఒకపక్క సుప్రీంకోర్టులో ఇదే అంశంపై విచారణ జరుగుతుండగా ముఖ్యమంత్రి ఇలా ప్రకటన చేయటం కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని బడేటి వ్యాఖ్యానించారు. వివేకా నందరెడ్డి కేసులో సిబిఐ విచారణ వేగవంతం కావడంతో బెంబేలెత్తుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాజధాని ప్రకటన చేశారని ఆయన విమర్శిం చారు. కార్యక్రమంలో పాలి ప్రసాద్, ఉప్పాల జగదీష్ బాబు, కొల్లేపల్లి రాజు,చోడే వెంకటరత్నం, బొరోతు బాలాజీ, వందనాల శ్రీనివాసరావు, జాలా బాలాజీ, జంపా సూర్యనారాయణ, ఆరేపల్లి తిరపతి, పిల్లారి శెట్టి సంధ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తా: తోట లక్ష్మీనారాయణ

తెలుగుదేశం రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణను టి నరసాపురం మండలంలోని కాపులు ఘనంగా సన్మానించారు. లక్ష్మీనారా యణ మాట్లాడుతూ మండలంలో



ఇప్పటివరకు ఏపార్టీ కూడా కాపులకు రాష్ట్రస్థాయి పదవులు ఇవ్వలేదని, తనపై నమ్మకంతో తనకు రాష్ట్ర స్థాయిలో పదవి రావడానికి కృషి చేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావుకు కాపుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అయన అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కాన్నిడి రాంబాబు, సాధనాల భూసిబాబు, అధిక సంఖ్యలో కాపులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## బాబాయ్ హత్య కేసులో సిబిఐ దూకుడు, జగన్‌లో వణుకు

**మావుళ్లమ్మ ఆలయం కొల్లు రవీంద్ర**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బి.సి.సెల్ చైర్మన్ మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర భీమవరంలోని మావుళ్ళమ్మను దర్శించుకున్నారు. ముందుగా భీమ వరం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ నాయకులు మావుళ్ళమ్మ దేవాలయంవద్ద కొల్లు రవీంద్రకు స్వాగతం పలికారు. కృష్ణబలిజ సాధికార కమిటీ రాష్ట్ర డైరెక్టర్ గంటా త్రిమూర్తులు గజమాలతో సత్కరిం చారు. అమ్మవారిదర్శనం అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గత 59 సంవత్సరాలుగా మావుళ్ళమ్మ వారి ఉత్సవాలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల గురించి మాట్లాడుతూ హత్యా రాజకీయాలు కలిగిన ఫ్యాక్షన్ కుటుంబాన్ని నుంచి వచ్చిన జగన్ తన నైజాన్ని వదలకుండా తన సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య తనవారే చేసినా ఎన్నికల రాజకీయాలలో తన మీడియా ద్వారా నారాసుర రక్తచరిత్ర అని రాయించా రని అన్నారు. సీబిఐ తన దూకుడును పెంచడంతో తాడేపల్లి ప్యాలెస్ ప్రకంపనాలకు గురవుతుందన్నారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్కరూపాయి నిధులు ఇవ్వకుండా బీసీల అభివృద్ధి సంక్షేమాన్ని జగన్ నిర్వీర్యం చేశారని విమర్శించారు. కార్యక్ర మంలో అంగన్వాడి డ్వాక్రా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్, శ్రీనివాస్, మావుళ్ళమ్మ దేవాలయ మాజీ ధర్మకర్తలు లంకి చిన్ని, చల్లబోయిన గోవింద్, గంగాధర్ పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

అవినాష్ నుండి చాలా సంఖ్యలో ఫోన్ కాల్స్ జగన్ ఇంటికే రావడంతో. ప్రజల దృష్టిని వివేకా హత్య కేసు నుండి మళ్లించ డానికి ఈ సైకో చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే విశాఖ రాజధాని ప్రస్తావన.

- అచ్చెన్నాయుడు,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు





గత రెండు రోజుల క్రితం దాతిలోనే నొప్పితో విజయవాడలోని రమేష్ హాస్పటల్‌లో చేరిన గన్నవరం ఇంచార్జ్. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడుని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు . కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ కొనకళ్ళ నారాయణరావు. మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ కొల్లు రవీంద్ర . పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జ్ బోడె ప్రసాద్.

# ట టిడిపి అధికారంలోకి వస్తే సమస్యల పరిష్కారం

## 61 వ డివిజన్‌లో బొండా ఉమా పాదయాత్ర



పాదయాత్రలో బొండా ఉమ మహేశ్వరరావు తదితరులు

61వ డివిజన్ దేవినేని గాంధీపురం నందు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమ మహేశ్వరరావు పాల్గొని. మహిళలతో కలిసి ఇంటిఇంటికి తిరిగి మహిళలు పడుతున్న బాధలు తెలుసుకోవడం జరిగింది.బొండా ఉమ ఇంటింటికి తిరుగుతూ ప్రజల కష్టాలను అడిగి తెలుసుకుంటూ. ఈ జగన్ ప్రజావ్యతిరేకమైన పాలన గురించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలకు వివరించి 9261292612 నంబర్‌కు స్థానిక ప్రజల చేత నెంబరుకు మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగినది.ఈ నాలుగు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రంలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదొర్కన్నారు అని. జగన్ రెడ్డి పాలన వల్ల పేదల జీవితాలు తల్లకిందులు అయ్యాయి అని అన్నారు.పప్పు, ఉప్పు. నిత్యావసర ధరలు అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయి అని. తెలుగుదేశం ప్రభుత్వంలో 500 రూపాయలు వచ్చే కరెంటు చార్జీలు ఈరోజున 1500 వరకు వస్తుందని కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ప్రశ్నించారు. ఇక్కడ స్థానికుల ఇళ్ల రిజిస్ట్రేషన్లు కూడా అధికారంలోకి రాగానే వైసిపి ప్రభుత్వం చేస్తామని చెప్పి మోసం చేశారని. స్థానిక వైసిపి ఎమ్మెల్యే డిసెంబర్ కల్లా రిజిస్ట్రేషన్లు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారని జనవరి వచ్చిందని ఇప్పటివరకు మా ఇంటి వైపు కన్నెత్తి కూడా చూడలేదని బోండా ఉమా గారికి వారి బాధను తెలియజేశారు. అలాగే కరెంటు చార్జీలు,ఇంటి పన్ను .నీటి పన్ను,చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం కాలువల నుంచి దుర్వాసన వస్తుంది అని చెప్పిన పట్టించుకోకుండా వదిలేస్తున్నారు,చిన్నపిల్లలని పెట్టుకుని ఆ దుర్వాసనల మధ్య రోగాలు వస్తున్న స్థానిక వైసిపి ఎమ్మెల్యే పట్టించుకున్న దాఖలాలు లేవు అని. అలాగే పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు 10 రూపాయలు పెంచారని. అలాగే గ్యాస్ బండ 1130 రూపాయలు చేసి ప్రతి మహిళ మీద భారాన్ని మోపారని అన్నారు.70 రూపాయలు వుండే కందిపప్పు 100 దాటిపోయిందని. ఈ వైసీపీ ప్రభుత్వం కి ఒక్క ఛాన్స్ ఇచ్చి మోసపోయామని చెప్తున్నారని మరలా రామ రాజ్యం రావాలి అంటే సైకోపాలన పోవాలి-సైకిల్ పాలన రావాలి అని కోరుకుంటున్నారు అని తెలియజేసారు. ఈ కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు. 61 వ డివిజన్ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాసరావు. డివిజన్ అధ్యక్షులు దాసరి దుర్గారావు (పెప్సీ). డివిజన్ సెక్రెటరీ అమ్మా రావు. సెంట్రల్ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ, శివకుమారి. అన్న బత్తుల శ్రీను. లలిత . భవాని. ఆకుల సూరి. దెందుకూరి మురళీకృష్ణ రాజా. పగడాల వెంకటే శ్వరావు. ఫైడ్ అన్న, సత్తిబాబు. ఎస్.కె. భాష .కంట రాజేషు. షఫీ. మల్లేష్ రావు. రాము, పని కుమార్ ,సైదులు ,నిమ్మగడ్డ వెంకటేశ్వరావు. టి. మల్లేష్ .భరణి. భాష, సెంట్రల్ టి ఎన్ టి సిఅధ్యక్షులు గరిమెల చిన్న . ఎస్. అశోక్ .మైనార్టీ నాయకులు సెంట్రల్ కార్యదర్శి భాష, కాసిం. బీసీ నాయకులు తంగిరాల కొండ .ఎస్సి నాయకులు జైపాల్, పర్వీన్ ,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నీ చల్లని చూపుతో చూడమ్మా



ఉయ్యూరులోని అంగరంగ వైభవంగా జరిగే శ్రీ కనక చింతయ్య వీరమ్మ తల్లి తిరునాళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారి మెట్టినింటికి వెళ్లి చీర సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భక్తులు కోలిన కోర్కెలు తీర్చే శ్రీ కనక చింతయ్య వీరమ్మ తల్లి తిరునాళ్లు ఆంధ్ర రాష్ట్రంలోనే ఎంతో ప్రత్యేకమైనవని. ఆ చల్లని తల్లి రాష్ట్ర ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నగర సాధికార అధ్యక్షులు జంపన వీర శ్రీనివాస్. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి. పదో వార్డ్ కౌన్సిలర్ పల్యాల శ్రీనివాస్, 12వ అధ్యక్షులు బూరెల నరేష్. ఆలయ కమిటీ వారు పారుపూడి సుబ్బారావు. నెరుసు బాలకృష్ణ. పారుపూడి ప్రసాదు. చలపాటి శ్రీను. వాసు. పవన్ తదితరులు పాల్గొన్నారు.



రమేష్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ శాసన మండలి సభ్యులు బచ్చుల అర్జునుడుని పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి దేవినేని ఉమా మరియు పార్టీ నేతలు.

# విశాఖ వ్యవహారం ఓ డ్రామా : దేవినేని ఉమ



దేవినేని ఉమ

ఏపీ సీఎం జగన్ అభద్రతా భావంతో ఉన్నారని టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమ విమర్శించారు. వివేకా హత్య కేసులో కుట్రదారులను సీబీఐ వెలుగులోకి తీసుకువస్తోందని. దీన్నుంచి దృష్టి మరల్చేందుకే విశాఖ వ్యవహారం మళ్లీ తెరపైకి తెచ్చారని ఆరోపించారు. కేసు విచారణలో ఉండగా సీఎం జగన్ ఎలా మాట్లాడతారని ఉమ ప్రశ్నించారు. జగన్ పై సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలని అన్నారు. బాబాయ్ హత్యకేసులో ముద్దాయిలను కాపాడేందుకు ఢిల్లీలో పైరవీలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నేతలు సీఎం వ్యాఖ్యలను సమర్థిస్తుండగా. విపక్షనేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను, రేషన్ మాఫియా చేతిలో పెట్టిన జగన్

అక్రమ రేషన్ అడ్డుకట్ట వేయకుండా రాష్ట్రమంతా రేషన్ మాఫియా విస్తరణ చేయటమే కాక జగన్ మోహన్ రెడ్డి ప్రజా రవాణా వ్యవస్థను రేషన్ మాఫియా చేతిలో పెట్టారని టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వ్యవస్థలను నాశనం చేస్తున్నాడని .జగన్ అనుయాయులు వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని.ప్రజా పంపిణీ వ్యవస్థను మాఫియాకు కట్టబెట్టిన జగన్ మోహన్ రెడ్డి నేడు ప్రజా రవాణా వ్యవస్థను కూడా మాఫియా చేతిలో పెట్టటం బాధాకరమని ధూళిపాళ్ళ ఆరోపించారు. ఆదివారం ఆముదాల వలస శ్రీకాకుళం మధ్యలో అక్రమ రేషన్ బియ్యంతో అధికారులకు చిక్కిన ఆర్టీసి కార్గో వాహనం జగన్ రేషన్ మాఫియా అక్రమాలకు నిదర్శనమని ధూళిపాళ్ళ నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం
https://www.telugudesam.org/

కేంద్ర బడ్జెట్ అభివృద్ధి దాయకంగా ఉంది. అయితే రాష్ట్రానికి పెద్దగా కేటాయింపులు లేకపోవడం విచారకరం. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం, వైసిపి ఎమ్మెల్యేల వైఫల్యంగానే భావించాలి.
- అబ్దుల్ అజీజ్, నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షులు



## లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం : సునీల్‌కుమార్

చిల్లకూరు మండలం చేడిమాల గ్రామం నందు స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలు పడుతున్న బాధలను, కష్టాలను అడిగి తెలుసుకొని వారి అభిప్రాయాలను నమోదు చేసుకుని, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను అందించారు. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి లక్షల కోట్లు ప్రజా ధనాన్ని ప్రభుత్వం మింగేసింది. గతంలో 200 కి మించని కరెంట్ బిల్లు లు ఇప్పుడు తక్కువలో తక్కువ 600 ఉంది. ఈ పంచాయతిలో చంద్రబాబు నాయు డు హయాంలో దాదాపుగా 7 కోట్ల రుపాయులతో అభివృద్ధి పనులు చేశాము. 12 సిమెంట్ రోడ్లు, ఒక స్మశాన వాటిక నిర్మించాము. ఆర్‌డబ్ల్యూఎస్ పథకం కింద త్రాగు నీటి కోసం పిడతలపూడి, నల్లయ్య పాలెం గ్రామాల నందు వాటర్ ట్యాంక్‌లను నిర్మించామన్నారు. చంద్రన్న భీమ కింద దాదాపుగా 10 మందికి 8.80 లక్షల రుపాయులు అందించామన్నారు. సీఎం సహా యనిధి కింద 3 కి 1.66 లక్షల రుపాయులు అంది ంచామన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క అభివృద్ధి పని ఎక్కడైనా జరిగిందా ఆలోచించుకోవాలని అన్నారు. రాబోయే రోజులలో చంద్రన్న పాలనకు మన మందరం స్వాగతం పలకాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వెంకటేశ్వర రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ నెలటూరు చిరంజీవి, సీనియర్ నాయకులు నాగేశ్వర రావు,రమేష్ నాయు డు, శ్రీనివాసులు నాయుడు, గురునాధం,బూత్ కన్వీనర్లు పోలయ్య, శ్రీనివాసులు,టీడీపీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే టీడీపి ఇన్‌చార్జి శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం అర్ధవీడు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న స్కూల్ టీచర్స్‌నీ కలిసి తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కు మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో మొదట ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరటం జరిగింది.



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి రచ్చ బండ కార్యక్రమం యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలంలోని చింతల, తుమ్మలబయలు గూడాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌వార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌కు ఎనలేని జనాదరణ

**- నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్**



175కి 175 సీట్లు గెలుస్తున్నట్లు జగన్మోహన్ రెడ్డి చెబుతున్నారని, ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చి తప్పు చేశామని ప్రజలు వేళ్ళ కొరుకుతున్నారని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ షేక్. అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు ఆయన మీడియాతో మాట్లాడుతూ , ఆంధ్ర రాష్ట్రంలో ఏ సర్వే తీసుకున్న తెలుగుదేశం పార్టీ రాబోతుందని తెలియజేస్తున్నాయన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీతో నడిచిన నాయకులు ఇప్పుడు విభేదిస్తున్నారని, భయపెట్టి నాలుగు రోజులు మాత్రమే విభేదిస్తున్న గొంతులను ఆపగలరని, ప్రజల గొంతు బయటికి రాకూడదని రకరకాల జీవోలు తీసుకొచ్చి ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయ్యారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పై ప్రజలకు నమ్మకం పోయిందని జీతాలు ఇవ్వలేని రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని, అభివృద్ధి చేస్తామని కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో కరువైందని ఉరేసుకుని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి కాంట్రాక్టర్ల వ్యవస్థను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. నిన్న మొన్నటి దాకా మన బిడ్డలకు లక్షల్లో జీతాలు వస్తున్నాయని చెప్పుకుంటున్నామని చంద్రబాబు దూరపు ఆలోచనతో ఆంధ్ర రాష్ట్ర బిడ్డలు ఐటి ఇండస్ట్రీలో స్థిరపడ్డారని వైసిపి ప్రభుత్వంలో ఐటి ఇండస్ట్రీ కుదేలైందని అన్నారు. చంద్రబాబు తెచ్చిన లూలు ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, అదాని డేటా సెంటర్, రామయ్యపట్నం పేపర్ మిల్ లను జగన్మోహన్రెడ్డి తరిమేసారని ఎవరి వ్యాపారాలు పచ్చగా ఉంటే వారి వ్యాపారాలపై వైసీపీ నాయకులు కన్నేస్తున్నారని అన్నారు. వైసిపి అయోమయ స్థితిలో ఉందని గత రెండు మూడు నెలలుగా జిల్లాలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని వారే కాదని నెల్లూరు జిల్లాకు సంబంధించి మరో నలుగురు ఎమ్మెల్యేలు కూడా టిడిపికి అప్లికేషన్ పెట్టుకున్నారని తెలిపారు. అధికారం ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలు వాతలు పెడతారని కొంతమంది తెలివిగా వాతలను ముందుగా గ్రహిస్తారని కొంతమంది వాతలు పడ్డాక తెలుసుకుంటారని అన్నారు. లోకేష్ బాబు యాత్రలో తారకరత్నకు స్ట్రోక్ వచ్చి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే రాష్ట్రంలో మానవత్వం ఉండే ప్రతి ఒక్కరు ఆయన ప్రాణాలతో బయటపడాలని కోరుకుంటే ఇక్కడ నెల్లూరులో కొంతమంది నాయకులు వెకిలి నవ్వడం సిగ్గుచేటని అన్నారు. వెకిలినవ్వులు నవ్వుతున్న వైసిపి నేతలు మనిషి జన్మ ఎత్తినట్లు లేరని ఇదే సంస్కారం వైసీపీ పార్టీలో నేర్పినట్టు ఉన్నారని. చంద్రబాబు లోకేష్ ల గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వారి కుటుంబ సభ్యుల గురించి మేమెప్పుడైనా దూషించామా అని ప్రశ్నించారు వైసీపీ నేతలు మానవత్వం లేని స్థితికి దిగజారిపోతున్నారని అన్నారు.

# కావలిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'



కావలి పట్టణ 39వ వార్డులో ఈరోజు తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం భాగంగా స్థానిక సమస్యలు తెలుసు కోవడంతో పాటు రాష్ట్రంలో జగన్ రెడ్డి పరిపాలన వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. సుబ్బానాయుడు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ బోగస్ పథకాలని, కేవలం 20 శాతం మందికే పథకాలు అమలు చేస్తూ లబ్ధిదారులను మోసం చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ బిల్లులు, వాహనాలు, ఇంకా రకరకాల సాకులు చూపి సంక్షేమ పథకాల్లో భారీగా కోత విధిస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం దౌర్భాగ్య పరిపాలనకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. 18 నెలలు జైల్లో ఉన్న ముఖ్యమంత్రికి అధికారం కట్టబెడితే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు బాగా తెలిసి వచ్చిందన్నారు. మరోసారి జగన్ మాయలో పడొద్దని, తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని బాగు చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. వీరితోపాటు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, రాష్ట్ర లీగల్ సెల్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు మరియు 5వ క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ పార్టీ మహిళా విభాగం అధ్యక్షు రాలు ద్రోణాదుల వాసంతి, వెంకట్రావు, పోతుగంటి శ్రీకాంత్, వార్డు టిడిపి పార్టీ అధ్యక్షులు తోట కళ్యాణ్, కమ్మిశెట్టి రమణయ్య బాబ్జి, బూసి రాజేష్, కె మనోజ్, ఖాదర్ అలీ, మహిళా నేతలు శ్రీలక్ష్మి, కుల్లురు అశ్విని, షేక్ మున్ని, జయంపు లీలావతి, లక్ష్మి, జూలీ అరుణ, షేక్ బిబిజన్, బూసి శేషమ్మ, చెన్నమ్మ, చెత్తమ్మ, నాగూర్, శివ, నలమోతు శ్రీనివాసులు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు ఉన్నారు.





పేదల ఆకలి తీర్చేందుకు 'అన్న కాంటీన్' జననీ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 22వ రోజు కొనసాగుతుంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

యువనేత నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్రకు రాయలసీమలో మంచి ఆదరణ లభిస్తోంది. అది చూసి ఓర్వలేకే వైసిపి పెద్దలు విమర్శలు చేస్తున్నారు.

– అమీర్‌బాబు, టిడిపి కడప జిల్లా నేత





## ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రానికి పట్టిన గతి ఇది

హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం వీరాపురం పంచాయతీ హుస్సేన్ పురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి.ప్రజల సమస్యలను, అడిగితెలుసుకున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు దేశం నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పని తీరును అడిగి తెలుసుకుంటూ ప్రజల సమస్యలను విని జగన్ పాలనా తీరు పై విచారం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృ ద్ధి జరుగుతుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో వైసీపీ పాలన మోసాలు, అబద్ధాలు, దౌర్జన్యాలతో సాగుతుందని వారు ఆరోపించారు. అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసర ధరలు, ధాన్యాన్ని కొనేనాథుడు లేక రైతులు, పెంచిన విద్యుత్ ధరలు చూసి అక్వా రైతుల, ఉపాధి లేక నిరుద్యోగులు ఇదేం ఖర్మ అంటూ విలవిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్ర సీఎంగా చంద్రబాబును ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాబు రావాలంటే జగన్ పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండల్ కన్వీనర్ రంగారెడ్డి 10వ క్లస్టర్ ఇంచార్జ్ నంబిసప్ప రఘు శేఖర్ రెడ్డి యూనిట్ ఇంచార్జ్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేంద్ర,నరసింహా రెడ్డి, బూత్ కన్వీనర్ రవీందర్ రెడ్డి, నంజి రెడ్డి , నర్సిరెడ్డి, శంకర్ రెడ్డి, రఘు, వాణిజ్య విభాగం జయచంద్ర, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి,మాజీ సర్పంచ్ చెన్నమ్మ, మాజీ సర్పంచ్ గంగప్ప, బూత్ కన్వీనర్ రాజశేఖర్, వీరాపురం అశ్వత్ రెడ్డి, రామకృష్ణాపూర్, పెద్ద వెంకటరామకు, శ్రీరామప్ప, గంగప్ప, రామ్ చంద్రప్ప, పంచాయతీ మెంబర్ మల్లికార్జున, గంగరాజు, కావలి గంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలు టిడిపి వైపే

సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీలో వ్యతిరేకతను ఆపుకోవాలని, సొంత పార్టీ 35 మంది ఎమ్మెల్యేలు,ఇద్దరు మంత్రులు,ఇద్దరు ఎంపీలు వైసీపీని వీడాలని ఉన్నారని కోటంరెడ్డి పేర్కొన్నారని. వైసీపీలో అసంతృప్తితో ఉన్నారని జగన్ ముందు సొంత పార్టీని చక్కదిద్దుకోవాలని టీడీపీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య హితవుపలికారు. బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..లోకేష్ పాదయాత్రతో జగన్ కు గుబులు పుట్టుకుందని అన్నారు. రాష్ట్రంలో రెడ్డి సామాజికవర్గం టీడీపీ వైపే ఉందని అలాగే క్రిష్టియన్ మైనార్టీలు కూడా చంద్రబాబు నాయకత్వం కోరుకుంటున్నారనే సత్యం గ్రహించాలన్నారు. వైసీపీలో తిరుగుబాటు ఎమ్మెల్యేలు చంద్రబాబు తో కలవనున్నారని అన్నారు. టీడీపీ 165 స్థానాల్లో గెలవనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి.5.22.47 డివిజన్ ఇంఛార్జీలు యశేఖర్,శ్రీనివాసులు,జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

# యధేచ్ఛగా అక్రమ మైనింగ్

**అధికారుల దాడుల్లో రెండు వాహనాలు స్వాధీనం**

**పోలీసులే మైనింగ్ అక్రమ రవాణా**

**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ ఆరోపణ**



మాట్లాడుతున్న బాలిశెట్టి హరిప్రసాద్

మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించి, రెండు వాహనాలు స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగిస్తే కేసు నమోదు చేయా ల్సింది పోయి వైసీపీ నేతలకు తొత్తులుగా మారి వాహనాలను వారికే అప్పగించడం దుర్మార్గం.పిర్యాదు చేసిన మైనింగ్ అధికారులపై బండ బూతులు తిట్టడం హేయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మండిపడ్డారు. కొందరు పోలీసు అధికారుల చర్యలు యావత్తు పోలీసు యంత్రాంగం తలదించుకునేలా చేశాయని ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం కడప నగరంలోని హరి టవర్స్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చింతగొమ్మదిన్నె మండలం లో కొన్ని ఏళ్లుగా గ్రావెల్ ను అక్రమంగా తరలిస్తూ వస్తున్నారన్నారు.దీనితో స్థానిక మహిళలు అక్రమ రవాణాపై కలెక్టర్ కు పిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేర మైనింగ్ అధికారులు దాడులు నిర్వహిం దారన్నారు. ఈ దాడుల్లో రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకుని సికె దిన్నె పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారన్నారు. కాసేపటికే సిఐ ఎస్సై లు వచ్చి పిర్యాదును స్వీకరిం చకుండా వాహనాలను అక్రమ రవాణా దారులకే అప్పగించడం దారుణమన్నారు.అంతేగాక పిర్యాదు చేసిన మైనింగ్ మహిళా అధికారులను బండ బూతులు తిట్టడం నీచమైన చర్య అన్నారు. అసలు అక్రమ మైనింగ్ కు ఉపయోగిస్తున్న వాహనాల్లో 8 పోలీసు అధికారులకు చెందినవిగా తమకు సమాచారం ఉంద న్నారు. పోలీసుల ముందే వైసీపీ నేతలు తీవ్ర పద జాలంతో దుర్భర్షాలడిన మైనింగ్ అధికారులు ఉన్నతాధికారులకు ఎందుకు పిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. వైసీపీ నేతలతో కొందరు పోలీసు అధికారులు కుమ్మక్కు కావడంతోనే ఇలాంటి సంఘటనలు చోటు చేసు కుం టున్నాయన్నారు. జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి సహజ వనరుల దోపిడీని అరికట్టాలని కోరారు.

# ప్రజల దృష్టి మళ్లించడానికే విశాఖ రాజధాని ప్రకటన



మాట్లాడుతున్న ఖాదర్ భాషా, అంకిరెడ్డి తదితరులు

కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా టిడిపి నాయకులతో కలిసి మాట్లాడుతూ జగన్ చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో వైయస్ కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ని సిబిఐ వారు హైదరాబాదులో విచారించడం అవినాష్ రెడ్డి కాల్ డేటా ఆధారంగా తీగ లాగితే డొంక కదిలినట్టు తాడేపల్లి కి చెందిన కొంతమంది వ్యక్తుల పేర్లు రావడం ఈ కేసు విషయంలో సిబిఐ వేగంగా దర్యాప్తు చేయడం తాడేపల్లి ప్యాలెస్కు కూడా ఉచ్చు బిగిస్తుందనే ఉద్దేశంతో ఢిల్లీ పెద్దలను కలిసేందుకు ఆయన హుటాహుటిన ఢిల్లీకి పోవడం జరిగిందని అన్నారు. ఇక్కడ రాష్ట్ర ప్రజలను వివేకానంద రెడ్డి హత్య నుండి రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించడానికి పారిశ్రామిక సదస్సులో తొందర్లోనే విశాఖపట్నం రాజధాని అవుతుందని తాను కూడా విశాఖపట్నం కి మారిపోతానని విశాఖపట్నంలో పరిశ్రమలు పెట్టుకోవాలని కోరడం జరిగింది మూడు రాజధానుల వ్యవహారంలో ఇప్పటికే హైకోర్టు, స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో వైసిపి ఎమ్మెల్యేల తిరుగుబాటు మరియు నారా లోకేష్ గారి యువగళం పాదయాత్ర రోజురోజుకు తెలుగుదేశం పార్టీ పుంజుకుంటున్న వైనం, చిగురిస్తున్న తెలుగుదేశం పార్టీ జనసేన పొత్తు ఇవన్నీ వెరసి జగన్మోహన్ రెడ్డిలో తీవ్రమైన వణుకు మొదలైంది. వీటన్నిటి నుండి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి విశాఖ రాజధాని అని ఢిల్లీలో ప్రకటించడం జరిగింది . సిబిఐ పూర్తిస్థాయి విచారణ జరిపితే తన డొల్లతనం బయటపడి ఆబాసు పాలవుతానని ప్రధాని మోడీని, కేంద్ర హోం మంత్రి అమిత్ షాని ప్రాధేయపడేదానికే ఆయన ఢిల్లీ వెళ్లారు గాని కానీ అక్కడ ఆయనకు ఢిల్లీ పెద్దల ఆశీస్సులు లభించలేదు . దాంతో దిక్కుతోచక విశాఖపట్నం రాజధానిని ఢిల్లీ గ్లోబల్ సబ్మిట్ సన్నాహక సమావేశంలో ఆయన పేర్కొనడం జరిగింది తప్ప ఎలాంటి పరిస్థితులలోనూ ఇప్పుడున్న పరిస్థితులలో విశాఖ రాజధాని అయ్యే పరిస్థితి లేదు. జగన్మోహన్ రెడ్డి మాటలు కూడా కోర్టు ధిక్కరణ కిందికి వస్తాయని ఆయన మీద సుప్రీంకోర్టు సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలని తెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జీవి రెడ్డి, గంగిరెడ్డిపాల్గొన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి వాళ్ల దౌర్జన్యం ఎక్కువైంది. ఇంతటి అరాచకం నా జీవితంలో ఎప్పుడు చూడలేదు. పరిపాలన ప్రజలకు చేరువ చేయడమంటే వాలంటీర్లతో బెదిరించడమా?.
- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



పేద ప్రజల ఆకలి తీర్చడమే టిడిపి ప్రభుత్వం యొక్క బాధ్యత అని తణుకు మండల టిడిపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ అన్నదాన కార్యక్రమం 120వ రోజుకు బుధవారం చేరుకుంది. ఈ నేపథ్యంలో దాతల సహాయ సహకారాలతో టిడిపి నాయకులు పేదలకు ఉచితంగా ఆహారం పంపిణీ చేశారు.

## కుంచంగి గ్రామంలో టిడిపి బైక్ ర్యాలీ

తెలుగుదేశం పార్టీ ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా కుంచంగి గ్రామంలో టిడిపి యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాల విధానాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసరావు, కూర రాము గణేష్ తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు తీర్పును అగౌరవపరచిన జగన్



ఢిల్లీ : సందర్భం లేకపోయినా ఢిల్లీలో సీఎం జగన్ అప్రస్తుత ప్రసంగం చేశారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జీవీరెడ్డి ఎద్దేవా చేశారు. వివేకానందరెడ్డి హత్య కేసు మెడకు చుట్టుకున్న తరుణంలో ప్రజల దృష్టి మళ్లించడానికే విశాఖ రాజధాని అంటున్నాడని విమర్శించారు. సుప్రీంకోర్టులో కేసు ఉండగా విశాఖ రాజధాని అని ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. విశాఖ రాజధానిగా సీఎం జగన్ ప్రకటించడం ద్వారా హైకోర్టు తీర్పును తాను ఖాతరు చేసేది లేదన్న ధిక్కార స్వరాన్ని వినిపించినట్లుగానే భావించాలని సామాజిక ఉద్యమకారుడు టి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన టీడీపీ జిల్లా అధ్యక్షులు

సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం పెద్దమంతూరు గ్రామానికి చెందిన నారాయణప్ప అనారోగ్యంతో బాధపడుతుండగా బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం చెరుకూరు గ్రామానికి చెందిన చిన్న నరసప్ప అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం మరణించగా అక్కడికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# లోకేశ్‌ను ఘనస్వాగతం పలికిన బైరెడ్డిపల్లి ప్రజలు



నారా లోకేశ్ పాదయాత్ర ఆరో రోజు యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా పలమనేరు బైరెడ్డిపల్లి మండలంలోని బేలుపల్లి నుంచి సాగుతోంది. ఆయన వెంట మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, బైరెడ్డిపల్లి టిడిపి నాయకులు సంఘీభావం ప్రకటిస్తూ నడుస్తున్నారు. ఈ సందర్భంగా దారి పొడుగునా బంతి పువ్వులు రోడ్డుపై వేసి బంతి పువ్వులపై మాజీ మంత్రి నారా లోకేష్‌కు శెట్టిపల్లి గ్రామస్తులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. లోకేశ్‌కు మహిళలు ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగున హారతులు పట్టారు. జై లోకేష్ జై జై లోకేష్ అంటూ తెలుగుదేశం పార్టీ నేతలు నినాదాలు చేశారు.



### చెరకు రైతుకు భరోసా

చెరకు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న నారా లోకేష్ బైరెడ్డిపల్లి మండలంలోని సాకే గ్రామంలో చెరకు రైతులతో నారా లోకేష్ మాట్లాడుతూ వారు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా అందడం లేదని నారా లోకేష్‌కు రైతు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చెరుకు రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామని హామీ ఇచ్చారు.

# సమస్యల సుడిగుండంలో రాష్ట్రం: కొల్లు



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం సమస్యల సుడిగుండంలో కూరుకుపోయిందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక మచిలీపట్నం నియోజకవర్గంలో మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం నిర్వహించారు. బాధితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనేని వారికి భరోసా ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి మోసం ఎదురైందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి తన సామాజిక వర్గానికి మాత్రమే న్యాయం చేకూర్చుకున్నారన్నారు. ప్రజా రాజధాని అమరావతిని కాదని విశాఖ వైపు మగ్గు చూపడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి ఫ్లెక్సీల ధ్వంసంపై మండిపడ్డ లోకేశ్



టిడిపి ఫ్లెక్సీల ధ్వంసంపై నారాలో లోకేశ్ మండిపడ్డారు. వైసిపి నాయకులకు తనదైన శైలితో హెచ్చరించారు.
కోలమాసనపల్లిలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ యువగళం పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి కార్యకర్తలు, నాయకులు టిడిపి ఫ్లెక్సీలు ధ్వంసం చేయడం దారుణమన్నారు. వైసిపి నాయకులకు టిడిపి ఫ్లెక్సీలు చూస్తే ఎందుకంత భయమని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి పసుపు రంగు అన్నా, తెలుగుదేశం పార్టీ అన్నా భయం పట్టుకుందని అన్నారు. మా సహనాన్ని పరీక్షించొద్దని మరోసారి మా జోలికి వస్తే తాటతీస్తామని హెచ్చరించారు. అంతకు ముందు ఆయనను గజమాలతో గ్రామంలోనికి ఆహ్వానించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి తోడ్పాటూ అందడం లేదని ఎరువుల కొరతతో కర్ణాటక నుంచి ఎరువులు తెచ్చుకుంటున్నట్లు లోకేశ్ ఎదుట రైతులు వాపోయారు.

## పాదయాత్ర సక్సెస్ కావాలని పూజలు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా 400 రోజుల పాటు 4000 కిలో మీటర్ల మేర సాగనున్న యువగళం పాదయాత్ర ఐదు రోజుల క్రితం కుప్పంలో ప్రారంభమైన సంగతి విదితమే. బుధవారం ఆరవ రోజు సందర్భంగా ఈ పాదయాత్ర నిర్విఘ్నంగా పూర్తి కావాలని మదనపల్లి నియోజకవర్గం నిరుగుట్టవారిపల్లి రామిరెడ్డిలే ఔట్ 35వ వార్డులో ఉన్న వినాయక స్వామి ఆలయంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సంపాదకీయం



పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1915 

కుష్వంత్ సింగ్ జయంతి. ప్రఖ్యాత నవలా రచయిత, జర్నలిస్టు, రాజకీయవేత్త, దౌత్యవేత్తగాను పనిచేశారు.

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



విద్యార్థి నాయకుడిగా...

1973-74 సంవత్సరం
శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ
విద్యార్థి సంఘం
సెక్రటరీగా ఎన్నికయ్యారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

గురువారం, 2 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



### ఆహారభద్రత

నేడు ప్రపంచ దేశాలు మాట్లాడుతున్న ఆహారభద్రత
ఆవశ్యకతను 1982లో గుర్తించిన మొట్టమొదటి
నాయకుడు ఎన్.టి.ఆర్. 1983 వరకు వరిఅన్నం
అనేది కొన్ని వర్గాలకు, ప్రాంతాలకు పరిమితమైన రోజుల్లో
రూ. 2/- కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి
ప్రతి పేదవాని ఆకలి తీర్చిన
"పేదల దైవం అన్న ఎన్.టి.ఆర్."

– టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## జగన్ సర్కారుకు హైకోర్టు సమ్మెట దెబ్బలు

కోర్టుల సమ్మెట దెబ్బలతో బహుశా వైసిపి సర్కార్ తల బొప్పి కట్టేసి ఉంటుంది. జగన్ సర్కారుకు హైకోర్టులో మరో ఎదురు దెబ్బ తగిలింది. సకాలంలో జీతాలు ఇప్పించండంటూ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు గవర్నర్‌ను కలిసి వేడుకోవడం తప్పైపోయింది. ఉద్యోగ సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయరాదో తెలుపాలంటూ షోకాజ్ నోటీస్ పంపించారు. సంఘం నేతలు మీడియాతో మాట్లాడటంతో రాష్ట్ర సర్కార్ పరువు బజార్లో పడిందని తెగ మథనపడిన ప్రభుత్వం ఒక పాత జీవోను బూజు దులిపి బయటకు తీసింది. దాని ప్రకారం ఉద్యోగ సంఘానికి నోటీస్ ఇచ్చింది. దీనిపై ఉద్యోగ సంఘం హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు వివిధ ప్రశ్నలతో ప్రభుత్వం తలంటేసింది. ఉద్యోగులు సమస్యలపై మాట్లాడకూడదా, ఉద్యోగులకు వాక్ స్వాతంత్రం లేదా అని నిలదీసింది. భావ ప్రకటన స్వేచ్ఛకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కును రాష్ట్ర ప్రభుత్వం అణుగదొక్కుతుందన్న భావన దీని వల్ల వ్యక్తమవుతోంది. రాజ్యాంగం కల్పించిన హక్కులను వారికి వర్తించవా అంటూ ప్రశ్నించి ఉద్యోగులు కూడా పౌరులేనన్న విషయం ప్రభుత్వానికి గుర్తు చేసింది. మీడియాలో మాట్లాడిన సందర్భంగా ఉద్యోగ సంఘం నేతలు ప్రభుత్వాన్ని అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసినట్టు ఎక్కడుందని ఆరా తీయడం ద్వారా కోర్టు అహంకారపూరితమైన తీరును ఎండగట్టినట్టయింది. ఉద్యోగుల సంఘం నేతలు ఏ నిబంధనలు ఉల్లంఘించారో షోకాజ్ నోటీసులో పేర్కొనలేదన్న హైకోర్టు వ్యాఖ్య ప్రభుత్వ నిర్ణయంలోని డొల్లతనాన్ని వేలెత్తి చూపుతుంది. ఆర్టికల్ 19 ఉద్యోగులకు వర్తించకపోవటం ఏమిటంటూ హైకోర్టు నిలదీస్తే ప్రభుత్వ న్యాయవాది వద్ద సమాధానం లేకపోవడం ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని తప్పు పట్టినట్టయింది. 1990లో జారీ చేసిన జీవో 223 ప్రకారం ప్రభుత్వం ప్రతినెల చివరి తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లించవలసి ఉంది. కానీ ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించకపోవడమే కాకుండా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు మరుసటి నెల 15 తర్వాత గాని పింఛన్లు చెల్లించడం లేదు. జిపిఎఫ్ లో ఉద్యోగులు దాచుకున్న రూ. 413 కోట్ల రూపాయలను ప్రభుత్వ పథకాలకు మళ్లించారు. ఉద్యోగులు గవర్నర్‌ను కలవడంలో ఎటువంటి తప్పు కనిపించడం లేదు. గతంలో ఇటువంటి పరిస్థితులు ఎప్పుడూ లేవు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని కోరుతూ వివిధ ముఖ్య కార్యదర్శులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన ఫలితం లేకపోవడంతో ఉద్యోగుల సంఘాలు గవర్నర్ ను కలిసి విన్నవించుకున్నాయి. ఉద్యోగుల జీతాల కోసం గవర్నర్ ను కలవడం దేశంలో ఇదే ప్రథమం కావటం గమనించదగ్గ విషయం.

## రహదారులు, మౌలిక సదుపాయాలపై శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యముందా?




శ్రీనివాస ప్రసాద్

రహదారులు నాగరికతకు చిహ్నాలు అంటారు. ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి గురించి చెప్పాలంటే అక్కడి రహదారులు, మౌలికసదుపాయాలు ప్రామాణికంగా తీసుకుంటారు. రహదారుల అభివృద్ధితో ఆర్ధకాభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలలో నాణ్యతా పెంపొందుతుంది. దీన్ని దృష్టిలో వుంచుకునే తెలుగుదేశం ప్రభుత్వ హయాం లో రహదారుల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. నూతనంగా రాష్ట్రం ఏర్పాటై ఆర్థికలోటుతో సతమతం అవుతున్నప్పటికి ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించారు. గత మూడున్నర సంవత్సరాలుగా అభివృద్ధి అన్న మాటే రాష్ట్ర ప్రజానీకం మరచిపోయింది. అభివృద్ధి అనేది కేవలం ప్రచారార్భాటాలకే పరిమితం అయింది..ఏ ప్రభుత్వానికైనా తాను చేసిన అభివృద్ధిని బాహాటంగా ప్రజలకు వివరించే పరిస్థితి వుండాలి. అందుకు శ్వేతపత్రం అనేది ఒక చక్కటి మార్గం. కానీ ప్రస్తుత ప్రభుత్వం కనీసం ఒక్కరంగంలో నైనా శ్వేతపత్రం విడుదల చేసే సాహసం చేయలేదు. అందుకు కారణం అందరికీ తెలిసిందే. అయితే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎంతో కీలకమైన రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనపై 2018వ సంవత్సరం డిసెంబరు 30వ తేదీన ఒక శ్వేతపత్రం విడుదల చేసింది. రాష్ట్రం మొత్తంమీద గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు 68,315 కిలోమీటర్లు వున్నాయి. పంచాయతీరాజ్ శాఖామంత్రి గా నారా లోకేశ్ పనిచేసిన స్వల్పకాలంలోనే 23,553 కిలోమీటర్ల గ్రామీణ రహదారు లను సిమెంట్ రోడ్లుగా మార్చివేశారు. అందుకోసం 5,694 కోట్ల రూపాయలు వ్యయం చేశారు. దేశంలోనే ఇది ఒక రికార్డు. మరో 8వేల కిలోమీటర్ల పొడవు నా రహదారిపనులు వివిధ దశలలో వున్నాయి. అదేసమయం లో పంట పొలాలకు వెళ్ళే రహదారులను 718 కోట్ల రూపాయల వ్యయంతో 11,253 కిలో మీటర్ల పొడవునా ఆధునీకరించారు. మరో రెండేళ్ల వ్యవధిలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారులు అన్నింటిని సిమెంట్ రోడ్లుగా మార్చే విధంగా ప్రణాళిక రూపొందించారు. అదేవిధంగా 10,755 హేబిటేషన్‌లకు 2020 నాటికి రహదారి సౌకర్యం కల్పించటంద్వారా రాష్ట్ర లేదా జిల్లా రహదారులతో అనుసంధానం చేయాలని టిడిపి హయాంలో లక్ష్యంగా నిర్ణయించారు. పభుత్వం మారిన తర్వాత ఆ ప్రతిపాదన ముందుకువెళ్లిన దాఖలాలు లేవు. టిడిపి హయాంలో మొట్టమొదటి సారిగా ' ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల నిర్వహణా విధానం 2017 ' ను రూపొందించి దానిని అమలు పరచేందుకు అవసరమైన నిధులను కేటాయించింది. రహదారుల అప్పటి ఉమ్మడి 13 జిల్లాలలోనున్న 22,283 కిలోమీటర్ల పొడవున్నరహదారుల మరమ్మత్తులు చేపట్టేందుకు ఆస్కారం ఏర్పడింది.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రైల్వే బడ్జెట్ పేదలకు అనుకూలంగా ఉంది. రాష్ట్రానికి కేటాయింపులు మాత్రం నిరాశాజనకంగా ఉన్నాయి. ఇది కేవలం వైసిపి ఎంపీల, ప్రభుత్వవైఫల్యమే.

- అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు



# చంద్రబాబు సాయం మరువలేనిది

**-తన తండ్రి వైద్యానికి రూ.8లక్షల సాయం**
**-నారా లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కొడుకు రమేష్ రెడ్డి**

క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్నబైరెడ్డిపల్లె మండలం నెల్లిపట్లకి చెందిన నిరుపేద సుబ్రహ్మణ్యంరెడ్డికి వైద్యం చేయించుకునే స్థోమత లేదని, తమ పరిస్థితిని అప్పటి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన అభయం ఇచ్చారని, ముఖ్యమంత్రి చంద్రబాబు సిఫారసుతో సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ. 8 లక్షలు మంజూరు చేయించారని. చంద్రబాబు రూపంలో మాకు దేవుడు అండగా నిలిచాడని సుబ్రహ్మణ్యం రెడ్డి కుటుంబం లోకేష్‌తో అన్నారు. అయితే కొద్దిరోజులకే సుబ్రహ్మణ్యం రెడ్డి మృతి చెందారని. మనిషి దక్కలేదని విషాదంలో మునిగిపోయారు. అయితే అత్యంత ఖరీదైన వైద్యం కోసం ఎటువంటి అప్పుచేయకుండా చంద్రబాబు మంజూరుచేసిన సొమ్ముతో ఆస్పత్రి బిల్లులు చెల్లించగలిగామని సుబ్రహ్మణ్యం రెడ్డి తనయుడు రమేష్ రెడ్డి చెప్పుకొచ్చారు. యువగళం పాదయాత్రలో తమ ఊరు వచ్చిన నారా లోకేష్‌ని కలిసిన సుబ్రహ్మణ్యంరెడ్డి తనయుడు రమేష్ రెడ్డి థ్యాంక్స్ చెప్పారు. మీ మేలు జీవితంలో మర్చిపోలేము సర్ .. జీవితాంతం మా కుటుంబం మొత్తం టీడీపీ జెండా వదలం సర్ అంటూ కృతజ్ఞతాభివందనాలు చేసి లోకేష్‌తో ఫోటో దిగారు .



## చెట్టంత కొడుకు దూరమైతే చేయూతనందించిన టిడిపి



చెట్టంత కొడుకుని రోడ్డుప్రమాదంలో కోల్పోయారు. అండగా ఉండే తనయుడు దూరం కావడంతో ఆ తల్లిదండ్రుల గుండెకోత అంతా ఇంతా కాదు. ఇటువంటి కష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులైన వారికి టిడిపి బీమా పరిహారంతో చేయూతన ందించింది. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లె మండలం కొలమసనపల్లె గ్రామానికి చెందిన ఎస్. సుబ్రహ్మణ్యంరెడ్డి, సరసమ్మ దంపతుల కుమారుడు శ్రీనాథ్‌రెడ్డి డిప్లొమా చేశాడు. కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు స్థానికంగా ఉన్న రత్నా బయోటెక్ ఫ్యాక్టరీలో పనిచేసేవాడు. 2015 డిసెంబరు 1వ తేదీన ఆర్టీసీ బస్సు ట్రాక్టర్‌ను ఢీకొన్న ప్రమాదంలో శ్రీనాథ్ రెడ్డి చనిపోయాడు. అన్నీ తానై కుటుంబాన్ని చూసుకుంటున్న వారసుడు ఇక లేడని తెలిసిన తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. కన్నకొడుకు కళ్లముందే విగతజీవుడైన దృశ్యం కన్నవాళ్లకు కంటిమీద కునుకునీ దూరం చేసింది. ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ తమ కుటుంబీకులకి అండగా నిలిచింది. చిరు చేయూతని అందించింది. టిడిపి సభ్యత్వం ద్వారా వచ్చిన రూ. 2లక్షలు బీమా పరిహారాన్ని శ్రీనాథ్ రెడ్డి కుటుంబానికి అందజేసింది. ఈ సొమ్ముతో పాడిపశువులను కొనుగోలు చేసి, డెయిరీకి పాలు అమ్ముతూ జీవనం సాగిస్తోంది సుబ్రహ్మణ్యం రెడ్డి కుటుంబం. పాదయాత్రలో తమ ఊరు మీదుగా వెళుతున్న నారా లోకేష్‌ని సుబ్రహ్మణ్యం రెడ్డి కలిశారు. కన్నకొడుకు దూరమైన శోకంలో ఉన్న తమకు టిడిపి బీమా సాయంగా నిలిచిందని వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బడ్జెట్ సామాన్యుడికి అనుకూలం : పట్టాభి

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలు సామాన్యుడికి సానుకూలంగా ఉన్నాయని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలను తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తోందని జాతీయ స్థాయిలో బడ్జెట్ ప్రతిపాధనలు ఆశాజనకంగా ఉన్నాయి. కానీ, రాష్ట్రానికి సంబంధించి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వైఫల్యం కారణంగా నిరుత్సాహంగా ఉందన్నారు. ఆదాయపు పన్ను పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచడం, కొత్త పన్ను స్లాబులు, రూ.15 లక్షలు ఆదాయం మించిన వారిపై 30శాతం పన్ను విధానం లాంటి నిర్ణయాలు సామాన్యుడికి అనుకూలంగా ఉన్నాయన్నారు. రైల్వేలకు రూ.2.4 లక్షల కోట్లు, పెట్టుబడి వ్యయం కోసం రూ. 10 లక్షల కోట్లు కేటాయించడం శు భపరిణామని ఆయన తెలిపారు. గ్రీన్ ఎనర్జీకి, ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టులకు రాయితీలు ప్రకటించడం భవిష్యత్తు ఇంధన అవసరాలు తీరుస్తాయని అన్నారు. 30 ఇంటర్నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లతో 4 వ తరం వృత్తి నైపుణ్యాలు పెంచాలని నిర్ణయించడం యువత భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందన్నారు. 50 కొత్త ప్రాంతీయ విమానాశ్రాయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం పర్యటక రంగానికి ఊతం ఇస్తుందన్నారు. 20 లక్షల కోట్లు వరకు వ్యవసాయరంగానికి రుణ సదుపాయం కల్పించడం రైతన్నలకు ఎంతో మేలు చేస్తుంది. జాతీయ స్థాయి అంశాలకు సంబంధించి కేంద్ర బడ్జెట్



ప్రతిపాధనలు సామాన్యులకు సానుకూలంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు జీరో అనే చెప్పాలి. ప్రక్క రాష్ట్రమైన కర్నాటక వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి రూ.5,300 కోట్లు సాధించికుంది. ఏపీలో కూడా వెనుకబడిన జిల్లాలు ఉన్నప్పటికీ బడ్జెట్ లో రూపాయి కేటాయించకపోవడం జగన్ రెడ్డి వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అనేక మౌళికరంగాల ప్రాజెక్టులకు కూడా కేంద్ర బడ్జెట్ లో మొండి చేయి చూపిందన్నారు.

## వైసిపి వైఫల్యం వల్లే అన్యాయం



2023-24 బడ్జెట్ లో ఈ సారి కూడా రాష్ట్రానికి అన్యాయమేనని టిడిపి పొలిట్ సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌కి వెళ్లి నిద్రపోతున్నారా? లేక సుచేతనవస్థలో ఉన్నారా. రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేశారని జగన్మోహన్ రెడ్డి 25 ఎంపీలు గెలిపిస్తే ప్రత్యేక హెూదా తీసుకొస్తామని నమ్మబలకి రాష్ట్ర ప్రజలకు మోసం చేశారు.

పోలవరం గురించి ప్రస్తావనే లేదని, జిల్లాకు సంబంధించిన స్టీల్ ప్లాంట్ నిధులు కేటాయింపులవని, కడప -బెంగళూరు రైల్వే లైన్ గత 4 సంవత్సరాలుగా నిధులు కేటాయింపులు లేవని ఆయన అన్నారు. టీని సాధించడంలో జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి ,ఎంపీలు,విఫలం అయ్యారని, మిగితా రాష్ట్రాలకు అన్ని రకాలుగా నిధులు కేటాయింపు జరిగాయని, కాని ఏపీ వచ్చేసరికి ఏ ప్రత్యేక కేటాయింపులు లేవని, ఇది రాష్ట్ర ప్రభుత్వం విఫలమన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.



తెనాలి పట్టణ 34వ వార్డు అధ్యక్షులు సోమ హరికృష్ణ తల్లి శ్రీమతి సోమ వరలక్ష్మీ దశ దిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఇది చారిత్రక బడ్జెట్. పేదలు, మధ్యతరగతి ప్రజానీకం, రైతులతో సహా సమాజంలోని అన్ని వర్గాల కలలను నేరవేరుస్తుంది. అమృతకాల్‌లో ప్రవేశ పెట్టిన తొలి బడ్జెట్ ఇది.

- నరేంద్రమోదీ, ప్రధానమంత్రి



# అన్ని వర్గాలకు బడ్జెట్‌లో సమన్యాయం: రూ.10 లక్షల కోట్లతో రూపకల్పన

2023-24 మూలధన పెట్టుబడి వ్యయాన్ని 33 శాతం పెంచి రూ.10 లక్షల కోట్లకు ఆర్థిక మంత్రి సీతారామన్ పెంచారు. ఇది జీడీపీలో 3.3 శాతంగా ఉంటుంది. రాష్ట్రాలకు ఊతం ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలకు 50 ఏళ్ల వడ్డీ లేని రుణం మరో ఏడాది పాటు కొనసాగుతుందని సీతారామన్ చెప్పారు. నీతి ఆయోగ్ రాష్ట్ర మద్దతు మిషన్ మూడేళ్లపాటు కొనసాగుతుందని ఆమె తెలిపారు. పిల్లలు, యుక్తవయస్కుల కోసం నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని ఆర్థికమంత్రి ప్రకటించారు. 5జీని ఉపయోగించి యాప్‌లను అభివృద్ధి చేయడానికి 100 ల్యాబ్‌లను ప్రకటించారు. జిడిపిలో ద్రవ్యలోటు 6.4 శాతంగా ఆమె అంచనావేశారు. 2023-24 ఆర్థిక లోటు 5.9 శాతంగా నిర్ణయించారు. పాన్ సాధారణ వ్యాపార గుర్తింపుగా ఉంటుంది. ప్రభుత్వం 5 శాతం కంప్రెస్డ్ బయో-గ్యాస్ ఆదేశాన్ని ప్రవేశపెట్టనుంది. ప్రభుత్వం 30 స్కిల్ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లను ఏర్పాటు చేయనుంది. 20 లక్షల కోట్లకు వ్యవసాయ రుణ లక్ష్యం పెంపు. సిగరెట్లపై 16 శాతం పన్ను పెంచారు. బంగారు కడ్డీలతో తయారు చేసిన వస్తువులపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం పెరిగింది. నేషనల్ డేటా గవర్నెన్స్ పాలసీని



తీసుకురానున్నారు. మహిళలకు 2 సంవత్సరాల పాటు మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్, 7.5 శాతం వడ్డీ రేటుతో రూ.2 లక్షల వరకు డిపాజిట్లను సీతారామన్ ప్రకటించారు. నేషనల్ డేటా గవర్నెన్స్ పాలసీని తీసుకురానున్నట్లు ఆర్థికమంత్రి చెప్పారు. మహిళలకు కొత్త పొదుపు పథకం రెండు సంవత్సరాలకు 7.5 శాతం స్థిర వడ్డీ రేటుతో మహిళల కోసం కొత్త పొదుపు పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. గరిష్ట డిపాజిట్ మొత్తం రెండు లక్షల రూపాయలుగా ఉంటుంది. స్కీమ్‌లో పాక్షిక ఉపసంహరణ సౌకర్యం కూడా ఉంటుంది. మహిళ లేదా ఆడపిల్ల పేరు మీద డిపాజిట్ చేయవచ్చు. దీనదయాళ్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం. గ్రామీణ మహిళలను చైతన్యవంతం చేయడం ద్వారా 81 లక్షల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసినట్లు సీతారామన్ తెలిపారు. పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి కింద చిన్న రైతులకు రూ.2.25 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ పథకం కింద మూడు కోట్ల మంది మహిళా రైతులకు రూ.54, 000 కోట్లు అందించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. సీనియర్ సిటిజన్ సేవి ంగ్ స్కీమ్ (ఎస్‌సిఎస్‌ఎస్)లో పెట్టుబడి పెట్టగల గరిష్ట మొత్తాన్ని ఇప్పుడున్న రూ. 15 లక్షలతో పోలిస్తే రూ.30 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

## బడ్జెట్ 2023

### పీఎం ఆవాస్ యోజన 66శాతం పెంపు



న్యూఢిల్లీ: 2023-24 కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమానికి భారీగా పెంచారు. ఈ కార్యక్రమానికి గతంలో కంటే 66 శాతం కేటాయింపులు పెంచుతున్నట్లు బుధవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలిపారు. దీంతో ఈ ప్రోగ్రాం కోసం 79 వేల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించారు. 2022-23 కేంద్ర బడ్జెట్‌లో అందరికీ హౌసింగ్ అనే గృహనిర్మాణం కార్యక్రమం కోసం 48 వేల కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదించారు. పీఎంఎవై ద్వారా గుర్తించబడిన అర్హులైన లబ్ధిదారులకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 80 లక్షల ఇళ్లు పూర్తి చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## వేతన జీవులకు ఊరట

న్యూఢిల్లీ: యేటా బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో తమకు లభించే పన్ను మినహాయింపుల కెసం వేతన జీవులు ఎదురుచూస్తుండడం సహజమే! ఆ తరువాత నిట్టూర్పులు వదలడమూ సహజమే! అయితే ఈసారి ఉద్యోగుల వదనాల్లో కొంతమేరకు ఉత్సాహం కనిపించేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రయత్నించారు. కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను రాయితీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 7 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కొత్త పన్ను విధానం ఇప్పుడు డిఫాల్ట్ పన్ను విధానంగా ఉంటుందని తెలిపారు. బుధవారం పార్లమెంట్‌లో 2023-24 కేంద్ర బడ్జెట్‌ను సమర్పించిన సందర్భంగా, కొత్త పన్ను విధానంలో పన్ను స్లాబ్‌ల సంఖ్యను కూడా తగ్గించారు. రూ. 0-3 లక్షల ఆదాయానికి పన్నుండదు. రూ. 3 లక్షల కంటే ఎక్కువ ఆదాయం. రూ. 5 లక్షల వరకు 5% పన్నుంటుంది. రూ. 6-9 లక్షల వరకు 10% పన్ను విధిస్తారు. రూ. 12-15 లక్షల ఆదాయం ఉన్న వారికి 20%, రూ. 15 లక్షలకు పైబడిన ఆదాయంపై రూ. 30% పన్ను విధిస్తారు.

## ధన్‌బాద్‌లో అగ్నిప్రమాదం

### - మహిళలు, పిల్లలతో సహా 14మంది సజీవదహనం

ధన్‌బాద్: జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లోని బహుళ అంతస్తుల భవనంలో సంభవించిన అగ్నిప్రమాదంలో 14 మంది సజీవదహనమయ్యారు. అగ్నిలో ఆహుతైన వారి మృతదేహాలను గుర్తించడంలో ఆయా కుటుంబాల వారు కూడా తమ అశకత్తను ప్రకటించారు. కాలిపోయిన వారిని బంధువులే గుర్తించలేని స్థితిలో ఉండడంతో ఆ మృతదేహాలు ఎవరెవరివో గుర్తించడం కష్టంగా ఉందని అధికారులు బుధవారం తెలిపారు. రాష్ట్ర రాజధాని రాంచీకి 160 కిలోమీటర్ల దూరంలోని జోరాఫటక్ ప్రాంతంలోని 'ఆశీర్వాద్ టవర్' రెండో అంతస్తులో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో మహిళలు, పిల్లలు సహా కనీసం 14 మంది సజీవదహనమయ్యారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాహిద్ నిర్మల్ మహెూ మెడికల్ కాలేజీలోని మార్చురీలో ఉంచినట్లు జిల్లా అధికారి ఒకరు తెలిపారు.

## మన్మోహన్‌కు జీవితకాల సాఫల్యపురస్కారం

ఢిల్లీ : భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ (90)కు బ్రిటన్‌లో జీవితకాల సాఫల్య అవార్డును ప్రకటించారు. ఆర్థిక, రాజకీయ రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా భారత్-బ్రిటన్ విజేతల సంఘం ఈ అవార్డును ప్రకటించింది.బ్రిటన్‌లోని భారత్ విద్యార్థులు , పూర్వ విద్యార్థుల సంఘం (ఎన్ఐఎస్ఏయూ) త్వరలోనే ఢిల్లీలో మన్మోహన్‌కు ఈ అవార్డును ప్రధానం చేస్తుంది. బ్రిటన్ విశ్వవిద్యాలయంలో చదివి లబ్ధప్రతిష్ఠులైన భారతీయ విద్యార్థులకు ఇచ్చే అవార్డు ఇది. భారత దేశ భవితకు సారథులైన యువత నుంచి ఈ గౌరవం పొందడం తనను ఎంతో కదిలిస్తోందని మన్మోహన్ తన లిఖిత సందేశంలో పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

న్యూఢిల్లీ: ప్రస్తుతం నైరుతి బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బుధవారం మధ్యాహ్నానికి పశ్చిమ-నైరుతి దిశగా పయనించి శ్రీలంక తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. నైరుతి బోబ్‌పై అల్పపీడనం ట్రింకోమలీ (శ్రీలంక)కి తూర్పు-ఆగ్నేయంగా 160 కి.మీ, కారైకాల్ (భారతదేశం)కి ఆగ్నేయంగా 420 కి.మీ దూరంలో అదే ప్రాంతంలో 05:30 వద్ద కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ-నైరుతి దిశగా కదిలి శ్రీలంక తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారి తెలిపారు.

## మొబైల్ ఇన్‌పుట్ల దిగుమతుపై సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ: మొబైల్ ఫోన్ల తయారీకి కొన్ని ఇన్‌పుట్ల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2023-24 బడ్జెట్ ప్రసంగంలో, భారతదేశ మొబైల్ ఫోన్ ఉత్పత్తి 2014-15లో 5.8 కోట్ల యూనిట్ల నుంచి గత ఆర్థిక సంవత్సరంలో 31 కోట్ల యూనిట్లకు పెరిగిందని చెప్పారు. ప్రపంచ క్రీడాకారులు చైనా ప్లస్ 1 వ్యూహం కోసం చూస్తున్నందున, భారతదేశం ప్రపంచానికి ఎలక్ట్రానిక్స్ పవర్‌హౌస్‌గా దూకుడుగా స్థానం సంపాదించుకున్న సమయంలో ఆమె ప్రకటన వచ్చింది.

## పూణెలో బస్సు ట్రక్కు ఢీ

### నలుగురు మృతి

పూణే: మహారాష్ట్రలోని పూణె-సోలాపూర్ హైవేపై బుధవారం ఉదయం ఆగివున్న ట్రక్కును బస్సు ఢీకొనడంతో నలుగురు మృతి చెందగా, దాదాపు 20 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పూణె జిల్లా యావత్ గ్రామ సమీపంలో బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు వారు చెప్పారు. ఆగి ఉన్న ట్రక్కును ప్రైవేట్ బస్సు వెనుక వైపు నుంచి ఢీకొట్టిందని యావత్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ హేమంత్ షెడ్గే తెలిపారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఉక్రెయిన్‌కు ఎఫ్ -16 యుద్ధ విమానాలు పంపడం లేదు. వైమానిక క్షేత్రాలు చేజిక్కించుకునేందుకు ఉక్రెయిన్ అడుగుతుంది కానీ మేము పంపడం లేదు. కేవలం ట్యాంకర్లను మాత్రమే పంపుతున్నాం.

- జోబైడెన్, అమెరికా అధ్యక్షుడు

# మేము పెంచిన ఉగ్రవాదం మమ్మల్నే మింగేస్తోంది

## ముజాహిదీన్ పెంచిన పాపం అనుభవిస్తున్నాం: పాక్



ఇస్లామాబాద్: పాముకు పాలుపోసి పెంచితే కలిగే పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ ప్రస్తుతం పశ్చాత్తాప దిశలో పయనిస్తోంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌లో టెర్రరిస్టు కార్యకలాపాలు పెచ్చుమీరి భద్రతాదళ సభ్యులతో పాటు సామాన్య ప్రజలను కూడా లక్ష్యంగా చేసుకుని విజృంభిస్తున్నాయి.. ఇందుకు గత సోమవారం పెషావర్‌లోని అత్యంత భద్రతావలయంలో ఉండే పోలీసు హెడ్‌క్వార్టర్లోని మసీదుపై జరిగిన ఆత్మాహుతి దాడే ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది. పెషావర్ పేలుళ్ల అనంతరం ముజాహిదీన్లను తయారుచేసి ప్రపంచ శక్తితో యుద్ధానికి దిగడం సమిష్టి తప్పిదమని పాకిస్థాన్ అంతర్గత మంత్రి రాణా సనావుల్లా అంగీకరించారు. "ముజాహిదీన్‌లను తయారు చేయాల్సిన అవసరం మాకు లేదు. మేము ముజాహిదీన్‌లను సృష్టించాము. అపై వారు ఉగ్రవాదులుగా మారా"రని జాతీయ అసెంబ్లీలో ఆయన పశ్చాత్తాపం ప్రకటించే రీతిలో చెప్పారు. గతంలో ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ ఖాన్ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పాలనలో మరణశిక్ష విధించబడిన తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) సభ్యులను కూడా విడుదల చేశారని మంత్రి చెప్పారు. దేశంలో ఉగ్రవాదులపై ఆపరేషన్‌ను జాతీయ భద్రతా కమిటీ నిర్ణయిస్తుందని రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చెప్పారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జర్బ్-ఎ-అజ్బ్ ఆపరేషన్ వంటి ఏకాభిప్రాయాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. "అత్యున్నత శక్తుల సాధనంగా ఉండాలనే మా కోరిక చాలా పాతది. ఉగ్రవాదంపై పోరులో పాకిస్థాన్ ఒంటరై పోయిం"దని ఆసిఫ్ ఆవేదన వ్యక్తంచేశారు. అమెరికాతో సత్సంబంధాలకు తాను మద్దతిస్తున్నప్పటికీ, వాషింగ్టన్ ఆదేశానుసారం, దాని ప్రయోజనాల కోసం పాకిస్థాన్ యుద్ధం చేయకూడదని ఆయన అన్నారు. ఆఫ్ఘనిస్థాన్ పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ, ఇది పాకిస్థాన్‌లో కూడా ప్రతిబింబిస్తుంది కాబట్టి దేశం మెరుగుపడాలని, శాంతియుతంగా ఉండాలనే కోరికను ఆయన వ్యక్తం చేశారు. "మేము ఆఫ్ఘనిస్థాన్ అభివృద్ధిని కోరుకుంటున్నాము. ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్లలో శాంతి ఒకదానితో మరొకటి ముడిపడి ఉంది"అన్నారాయన. పెషావర్ పేలుడును ఖండిస్తూ, దేశంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ఐక్య ఫ్రంట్ నిర్మించే ప్రయత్నంలో అన్ని "రాజకీయ శక్తులు" కలిసి రావాలని ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంగళవారం కోరారు.

## 2019 బాంబు పేలుళ్లకు సిరిసేన క్షమాపణలు



కొలంబో: 11 మంది భారతీయులు సహా 270 మందికి పైగా మరణించిన 2019 ఈస్టర్ సండే బాంబు పేలుళ్లకు శ్రీలంక మాజీ అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన మంగళవారం దేశంలోని మైనారిటీ కాథలిక్ సమాజానికి క్షమాపణలు చెప్పారు. ఐఎస్ఐఎస్‌తో సంబంధం ఉన్న స్థానిక ఇస్లామిస్ట్ తీవ్రవాద గ్రూపు నేషనల్ తౌహీద్ జమాత్ (ఎన్‌టీజే)కి చెందిన తొమ్మిది మంది ఆత్మాహుతి బాంబర్లు 2019 ఏప్రిల్ 21న మూడు కాథలిక్ చర్చిలు, అనేక విలాసవంతమైన హొటళ్లలో వరుస పేలుళ్లకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో 270 మందికి పైగా మరణించారు. మరో 500 మంది గాయపడ్డారు. ముందస్తు గూఢచార సమాచారం అందుబాటులోకి వచ్చినప్పటికీ దాడులను నిరోధించలేకపోయారని అప్పటి అధ్యక్షుడు సిరిసేన, ప్రధాని రణిల్ విక్రమసింఘేలపై ఆరోపణలతో ఈ పేలుళ్లు రాజకీయ తుఫానును రేకెత్తించాయి. "ఇతరులు చేసిన పనికి కాథలిక్ కమ్యూనిటీని నేను క్షమాపణలు అడుగుతున్నా"నని తన ఫ్రీడమ్ పార్టీ సమావేశంలో సిరిసేన అన్నారు. బాధితులకు 100 మిలియన్ ఎస్-ఎల్ఆర్‌లను పరిహారంగా చెల్లించాలని జనవరి 12న సుప్రీంకోర్టు ఆదేశించిన వారాల తర్వాత ఆయన క్షమాపణలు చెప్పారు. బాధితులకు చెల్లించడంలో విఫలమైతే కోర్టు ధిక్కార ఆరోపణలపై ఆయన జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. 2015 నుంచి 2019 వరకు శ్రీలంక అధ్యక్షుడిగా ఉన్న సిరిసేన, 2024లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తానని కూడా ప్రకటించారు. బాధితుల బంధువులు, కాథలిక్ మతాధికారులు, శ్రీలంకకు చెందిన న్యాయవాదుల సంఘం బార్ అసోసియేషన్ సహా 12 మంది పిటిషనర్లు దాడులను నిరోధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అప్పటి అధ్యక్షుడిపై ప్రాథమిక హక్కుల పిటిషన్‌ను దాఖలు చేశారు. సిరిసేన నియమించిన అధ్యక్ష విచారణ బృందం దాడులను నిరోధించడంలో విఫలమైనందుకు అప్పటి అధ్యక్షుడిని దోషిగా తేల్చింది.

## అమెరికా పర్యటనకు మోదీకి బైడెన్ బిడెన్ ఆహ్వానం

వాషింగ్టన్: వచ్చే వేసవిలో తమదేశంలో పర్యటనకు రావలసిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆహ్వానించినట్లు తెలిసింది. ఆ ఆహ్వానాన్ని మోదీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. రెండు వైపుల అధికారులు ఇప్పుడు పరస్పర అనుకూలమైన తేదీల కోసం పనిచేస్తున్నారు. సెప్టెంబరులో జరిగే శిఖరాగ్ర సమావేశానికి దారితీసే జి 20కి సంబంధించి భారతదేశం ఈ సంవత్సరం వరుస కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దీనికి బైడెన్ హాజరవుతారు. రెండు వైపుల అధికారులు జూన్‌లో తగిన తేదీల కోసం చూస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. జూలైలో అమెరికా ప్రతినిధుల సభ, సెనేట్ రెండూ సెషన్‌లో మాత్రమే కాకుండా, ముందుగా నిర్ణయించిన దేశీయ నిబద్ధత లేదా అంతర్జాతీయ నిశ్చితార్థాలు లేనప్పుడు మోదీకి ముందస్తు కార్యక్రమాలు లేకుండా రెండు రోజులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు.

## ఆత్మాహుతి దాడికి భద్రతా వైఫల్యమే కారణం

పెషావర్: పాకిస్థాన్‌లోని పెషావర్‌లో మసీదులో జరిగిన ఆత్మాహుతి దాడికి భద్రతావైఫల్యమే కారణమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దాడిలో వందమంది మరణించారు. శిథిలాల కింద మరిం మంది చిక్కుకుపోయి ఉండవచ్చుననే అనుమానాలతో రెస్క్యూ సిబ్బంది అంగుళం అంగుళం గాలిస్తున్నారు. బాంబర్ ఎలా చొరబడ్డాడనే దానిపై దర్యాప్తు జరుగుతోంది. వాయువ్య పెషావర్ నగరం హై-సెక్యూరిటీ జోన్‌లో ఉంది. భద్రతా అధికారుల ప్రకారం, సోమవారం జుహర్ (మధ్యాహ్నం) ప్రార్థనల సమయంలో ముందు వరుసలో ఉన్న ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చేసుకున్నాడు.

## మయన్మార్ సంస్థలు, వ్యక్తులపై అమెరికా ఆంక్షలు



వాషింగ్టన్: మయన్మార్‌లోని పౌర ప్రభుత్వాన్ని తొలగించిన తిరుగుబాటుకు రెండేళ్ల వార్షికోత్సవం సమీపిస్తున్నందున మయన్మార్ సైనిక పాలనకు అనుకూలంగా మసలుకునే వ్యక్తులు, సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించింది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం, మయన్మార్ ఎన్నికల సంఘం, అనేక మైనింగ్ సంస్థలు, వాటి అధికారులు, ప్రస్తుత, మాజీ సైనిక అధికారులతో సహా ఆరుగురు వ్యక్తులు, మూడు సంస్థలపై ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు అమెరికాలో ఆయా వ్యక్తులు, సంస్థలకున్న ఆస్తులపై ప్రభావాన్ని చూపుతాయి.

## అంతరిక్ష సహకారంపై అమెరికా-భారత్ చర్చలు



వాషింగ్టన్: ద్వైపాక్షిక అంతరిక్ష సహకారాన్ని ముందుకు తీసుకెళ్లే మార్గాలను చర్చించడానికి భారత్, అమెరికాకు చెందిన ఉన్నత అంతరిక్ష అధికారులు వాషింగ్టనలో సమావేశమయ్యారు. "ద్వైపాక్షిక అంతరిక్ష భాగస్వామ్యాన్ని ఉన్నత కక్ష్యలకు ఎలివేట్ చేయడానికి రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నా"యని అమెరికాలోని భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధు ట్వీట్‌లో తెలిపారు. మంగళవారం విదేశాంగ శాఖలోని ఫాగీ బాటమ్ ప్రధాన కార్యాలయంలో నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్, ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్‌తో కలిసి ఇండియా-యుఎస్ సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ (సిఎస్‌జెడబ్ల్యుజి)ని ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఆటోమేషన్, రోబోటిక్స్‌పైన పట్టు సాధిస్తే భవిష్యత్తు వారిదే. రోబోటిక్స్ ఇంజినీరింగ్ ప్రపంచంలోనే హైఎండ్ జాబ్‌గా ఉండబోతుంది. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళ్లే యువతకు చక్కటి ఉద్యోగ అవకాశాలుంటాయి.



హెల్ప్ డెస్క్

## జుట్టు త్వరగా ఆరాలని డ్రయర్లు వాడుతున్నారా?



కాలేజ్‌కు వెళ్లే అమ్మాయిలు లేదా ఆఫీసుకు వెళ్లే మహిళలు స్టైల్‌గా కనిపించడానికో లేక సమయాభావం వల్లనో జుట్టు త్వరగా ఆరాలని డ్రయర్లు వాడుతారు. అయితే వీటివల్ల అప్పటికప్పుడు జుట్టు ఆరిపోయి సమస్య పరిష్కారం అయిపోయినా అవి కొత్త సమస్యలు తెచ్చిపెడతాయి. అలాంటి ఉత్పత్తుల ద్వారా విడుదలయ్యే వేడి జుట్టుని మరింత బలహీనపరుస్తుంది. ఇక, తల దువ్వేటప్పుడు వెంట్రుకలు సగంలో తెగిపోవడం లేదా మొత్తానికి వూడిపోవడం జరుగుతుంది. కాబట్టి డ్రయర్లు, కర్లర్స్, స్ట్రెయిటనర్స్ మొదలైన ఉత్పత్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

## పెప్లమ్ టాప్స్‌తో మరింత అందం

మనలో చాలామందికి మార్కెట్లో వచ్చిన కొత్తరకం దుస్తుల్ని కొనేయడం అలవాటు. అవి తమకు నప్పుతాయా లేదా అని చూడకుండా కొనుగోలు చేస్తుంటారు. నిజానికి అన్నీ అందరికీ నప్పవు. కానీ పెప్లమ్ దుస్తులు మాత్రం ఇందుకు మినహాయింపు. ఇవి కాలేజ్ పిల్లల నుంచి ఉద్యోగినుల వరకూ అందరికీ బాగుంటాయి. సన్నటి మెరుపు తీగలకీ, బొద్దుగా ఉండే ముద్దు గుమ్మలకీ కూడా భేషుగ్గా ఉంటాయి. అటు గ్లామరస్‌గా, ఇటు ప్రొఫెషనల్‌గా కనిపించాలంటే పెప్లమ్ టాప్స్ ఉత్తమ ఎంపిక అంటున్నారు కాస్ట్యూమ్ డిజైనర్లు. మన అభిరుచికి నచ్చే రకం ఎంచుకుని ప్రశంసలు కొట్టేయడమే తరువాయి. ఇవి ట్యాపర్డ్ ప్యాంట్లు, స్కిన్నీ జీన్స్, నేరో పెన్సిల్ స్కర్టుల మీదకు మరింత అందంగా కనిపిస్తాయి.



# చదువు

సీఐఎస్ఎఫ్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్ : http://www.cisfrectt.in/లో చేసుకోవచ్చు.

## సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ అవుతారా?



అణుశక్తి ప్లాంట్లు, స్పేస్‌స్టేషన్లు, కరెన్సీ నోట్ ప్రెస్‌లు, నౌకాశ్రయాలు, ఎయిర్‌పోర్టులు, స్టీల్‌ప్లాంట్లు, హైడ్రాలిక్/థర్మల్ పవర్‌ప్లాంట్లు.. మొదలైన వాటికి దేశ ఆర్థిక వ్యవస్థలో ఎంతో ప్రాధాన్యం ఉంది. వీటి భద్రతను బాధ్యతగా నిర్వర్తిస్తోంది... సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్). హోమ్‌శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తోన్న ఈ సంస్థ తాజాగా 451 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. అర్హులైన పురుష అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ)/ ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ)/డాక్యుమెంటేషన్/ట్రేడ్ టెస్ట్/రిటెన్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాత పరీక్షను ఓఎంఆర్/ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో ఇంగ్లిష్, హిందీ భాషల్లో నిర్వహిస్తారు. పీఎస్‌టీ/పీఈటీ, డాక్యుమెంటేషన్ అండ్ ట్రేడ్ టెస్ట్ తర్వాత రాత పరీక్ష ఉంటుంది. అన్ని దశల్లోనూ పాసైనవారికి చివరగా వైద్య పరీక్షను నిర్వహిస్తారు. రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగానే తుది ఎంపిక ఉంటుంది. నియామక ప్రక్రియను దేశవ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో నిర్వహిస్తారు. అర్హత: మెట్రిక్యులేషన్/తత్సమాన పరీక్షను పాసవ్వాలి. హెవీమోటర్ వెహికల్ లేదా ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ లైసెన్స్ ఉండాలి. వయసు: 21 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. దరఖాస్తు ఫీజు: రూ.100 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, ఈఎస్ఎం అభ్యర్థులు ఫీజు చెల్లించనవసరం లేదు. దరఖాస్తుకు చివరి తేదీ: 22.02.2023

హెల్ప్ డెస్క్

## సీఐఎస్ఎఫ్ పోస్టులకు దరఖాస్తు చేయాలంటే..

సీఐఎస్ఎఫ్ పోస్టుల కోసం కానిస్టేబుల్స్/డ్రైవర్, కానిస్టేబుల్స్/డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ (డ్రైవర్ ఫర్ ఫైర్ సర్వీసెస్) పోస్టులు రెండింటికీ దరఖాస్తు చేయాలనుకున్నా ఒక్క దరఖాస్తును పంపితే సరిపోతుంది. అయితే మొదటి, రెండు ప్రాధాన్యాలు వేటికో స్పష్టంగా తెలియజేయాలి. దరఖాస్తును సమర్పించిన తర్వాత దీంట్లో మార్పులకు అవకాశం ఉండదు. నియామకాలు తాత్కాలికమే అయినప్పటికీ పర్మనెంట్ చేసే అవకాశాలుండవచ్చు. ఎంపికైన అభ్యర్థులు దేశ, విదేశాల్లో ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్/ ఈఎస్ఎం కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ పోస్టులకు దివ్యాంగులు అర్హులు కాదు.

# చిత్రం



"వరుణ్ తేజ్ పెళ్లి త్వరలోనే ఉంటుంది. వరుణ్ ఎవరిని పెళ్లి చేసుకోనున్నాడు అనే విషయంపై నేను ఇప్పుడే కామెంట్ చేయను. త్వరలోనే తనకు కాబోయే భార్య గురించి తనే స్వయంగా వెల్లడిస్తాడు.
– నాగబాబు





**28**

పొన్నియిన్ సెల్వన్ 2' ఐమాక్స్ స్క్రీన్‌లతో ఏప్రిల్ 28న మీ ముందుకొస్తోంది అని దర్శకుడు మణిరత్నం ట్వీట్ చేశారు.



## స్టైలిష్ కాప్‌గా సమంత.. సిటాడెల్ నుంచి సామ్ లుక్ రిలీజ్..!

మయోసైటిస్ వ్యాధి నుండి హీరోయిన్ సమంత వేగంగా కోలుకుంటుది. కొన్ని రోజులుగా షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చిన ఆమె తాజాగా 'సిటాడెల్' వెబ్ సిరీస్ కోసం మళ్లీ కెమెరా ముందుకు వచ్చింది. రుస్సో బ్రదర్స్ రూపొందిస్తున్న 'సిటాడెల్' ఫ్రాంచైజీలో ఇది ఇండియన్ ఒరిజినల్ సిరీస్. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ సిరీస్‌లో వరుణ్ ధావన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా సమంత ఈ వెబ్ సిరీస్‌ను అనౌన్స్ చేస్తూ తన లుక్‌ను అభిమానులతో పంచుకుంది. ఇందులో మోడరన్ లుక్‌లో, స్టైలిష్ కాప్‌గా కనిపిస్తుంది. ఇక సామ్ త్వరలోనే ఖుషీ షూటింగ్‌లో కూడా పాల్గొననున్నట్లు తెలుస్తుంది. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నాడు.



## ఆర్‌ఆర్‌ఆర్ ఖాతాలో 'గోల్డెన్ టొమాటో అవార్డు'

ఇప్పటికే పలు పురస్కారాలు దక్కించుకున్న 'ఆర్‌ఆర్‌ఆర్' మరో అవార్డుకు ఎంపికైంది. 'ఫ్యాన్ ఫేవరెట్ మూవీ' విభాగంలో 'గోల్డెన్ టొమాటో అవార్డు' అందుకుంది. 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపింది. సినీ ప్రియులు వేసే ఓటు ఆధారంగా.. అమెరికాకు చెందిన రోటెన్ టొమాటోస్ వెబ్‌సైట్ ప్రతి ఏడాదీ ఈ అవార్డులు ప్రకటిస్తుంటుంది. 2022కుగాను 'ఆర్‌ఆర్‌ఆర్' ఎంపికైంది. ఉత్తమ చిత్రాలుగా నామినేషన్ దక్కించుకుని 2023 ఆస్కార్ బరిలో నిలిచిన 'టాప్‌గన్: మావరిక్', 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్', 'అవతార్: ది వే ఆఫ్ వాటర్'లను వెనక్కి నెట్టి 'ఆర్‌ఆర్‌ఆర్' నంబరు 1గా నిలవడంపై భారతీయ చలన చిత్ర పరిశ్రమలో హర్షం వ్యక్తమవుతోంది.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ 3వ టీ20 మ్యాచ్ ఫిబ్రవరి 1న జరగనుంది.




## భారత్‌లో వాలీబాల్ వరల్డ్ టోర్నీ

వాలీబాల్ క్లబ్ ప్రపంచ చాంపియన్ షిప్‌నకు భారత్ ఆతిథ్యమివ్వబోతున్నది. వాలీబాల్ వరల్డ్, ఎఫ్ఐవీబీ మంగళవారం అధికారిక ప్రకటనలో ధృవీకరించాయి. పీవీఎల్‌తో కలిసి రెండేండ్ల పాటు కొనసాగేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. వాలీబాల్ పవర్‌హౌజ్‌లుగా వెలుగొందుతున్న ఇటలీ, బ్రెజిల్, ఇరాన్‌తో కలిసి ఆతిథ్య హోదాలో భారత్ బరిలోకి దిగనుంది. ప్రైమ్‌వాలీబాల్ లీగ్ 2023, 2024 ఎడిషన్లలో విజేతగా నిలిచిన జట్టు మెగాటోర్నీకి అర్హత సాధిస్తుంది. డిసెంబర్ 6 నుంచి 10 వరకు జరిగే అవకాశమున్న టోర్నీ ఆతిథ్య నగరాన్ని ఈ ఏడాది ప్రకటించనున్నారు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా ఉమెన్ x సౌతాఫ్రికా ఉమెన్
(సా.6.30 నుంచి)

# రికీ అజేయ సెంచరీ పటిష్ట స్థితిలో ఆంధ్రా

ఇండోర్ వేదికగా మధ్యప్రదేశ్‌తో జరుగుతోన్న రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్రా జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. రికీ భుయ్ (115 బ్యాటింగ్‌; 200 బంతుల్లో 12x4, 1x6) అజేయ సెంచరీతో మెరవడంతో భారీ స్కోరుకు పునాది వేసుకుంది. తొలి రోజు, మంగళవారం ఆట చివరికి ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 262/2తో నిలిచింది. రికీతో పాటు కరణ్ షిండే (83 బ్యాటింగ్‌; 222 బంతుల్లో 9x4, 1x6) సత్తా చాటాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర 58/2తో ఇబ్బందుల్లో పడింది. కెప్టెన్ హనుమ విహారి (16) కూడా రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. అవేశ్‌ఖాన్ బౌన్సర్‌ను ఆడే క్రమంలో విహారి మణికట్టుకు గాయమైంది. ఈ స్థితిలో కరణ్‌తో కలిసి రికీ ఇన్నింగ్స్ నిలబెట్టాడు. ఈ క్రమంలో భుయ్ సెంచరీ చేయగా.. కరణ్ శతకానికి చేరువలో ఉన్నాడు.



చైతన్యరథం



LISTEN WATCH

> నేను టిడిపిలో జీవితకాల సభ్యుడిని. పార్టీ స్థాపించినప్పటి నుండి నేటి వరకూ కార్యకర్తగా, జిల్లా అధ్యక్షునిగా, వనపర్తి ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యునిగా వివిధ హోదాల్లో పనిచేశాను.
>
> - రావుల చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు



## తారకరత్న వెంటనే కోలుకోవాలి

**శ్రీ కోదండ రామాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి తెలుగు యువత ప్రత్యేక పూజలు నిర్వహించారు.**

ఖమ్మం తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొని గుండె నొప్పితో యాత్రలోనే కుప్ప కూలిన నందమూరి తారకరత్న వెంటనే కోలుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం పక్కన ఉన్న శ్రీ కోదండ రామాలయంలో తెలుగు యువత నాయకులు నల్లమల్ల రంజిత ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించడం జరిగింది ఈ పూజ కార్యక్రమంలో గుత్తా సీతయ్య సాన బోయిన శ్రీనివాస్ గౌడ్ తాళ్లూరి శ్రీనివాస్ మేకల సత్యవతి నున్న నవీన్ చౌదరి నున్న తాజుద్దీన్ వై జేమ్స్ గుడిపూడి నాగేశ్వరావు గోపి శంకర్ పాల్గొన్నారు.

## కాసానికి వివిధ పార్టీల నేతల పరామర్శ

**- అంత్యక్రియలో పెద్ద ఎత్తున పాల్గొన్న తెలుగుదేశం రాష్ట్ర నాయకులు, శ్రేణులు, కాసాని అభిమానులు**







తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాతృమూర్తి కౌసల్య అంత్యక్రియలను నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాచుపల్లిలో నిర్వహించారు. కాసాని జ్ఞానేశ్వర్ తల్లి భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో బిజెపి ఎమ్మెల్యే మాజీ మంత్రి ఈటెల రాజేందర్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కిని నర్సింహులు, నందమూరి సుహాసిని, కాంగ్రెస్ మాజీ ఎంపీలు మల్లు రవి, ఎం.అంజన్ కుమార్ యాదవ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, జ్యోత్స్న, జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కెయం ప్రతాప్, కూరపాటి వెంకటేశ్వర రావు, రాజు నాయక్, షేక్ ఆరీఫ్, విజ నాయుడు,సుభాష్ యాదవ్, కొమ్మిడి వెంకట్ రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, పొగాకు జయ రామ్, హరికృష్ణ, బుగ్గిడి , గుత్తా సీతయ్య మెట్టుకాడి శ్రీనివాస్, ముప్పిడి గోపాల్, వెంకటేశం, ఏఎస్ రావు, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రసేన్, యాదవ మహాసభ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, అంబర్ పేట్ శంకర్, రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, ముదిరాజ్ సంఘం, మహాసభకు చెందిన నాయక, శ్రేణులు అంత్యక్రియలలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలు వింటూ, భరోసా ఇస్తూ!



ప్రజల్లో మమేకమవుతూ లోకేష్ పాదయాత్ర అడుగడుగునా నీరాజనాలు పలుకున్న జనం యువగళం పాదయాత్ర దృష్టికి సమస్యల వెల్లువ టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగుతోంది. పాదయాత్ర ప్రారంభించే ముందు సెల్ఫీవిత్ లోకేష్ కార్యక్రమంలో భాగంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువకులను కలిసి ఫోటోలు దిగారు. అడుగడుగునా యువనేతను వివిధ వర్గాల ప్రజలు కలిసి తమ సమస్యలను విన్నవిస్తూ పరిష్కారానికి కృషిచేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు.

**70వేలు ఖర్చయితే, 50వేల రాబడి వస్తోంది!**

**-వెంకటరమణ, చెరకు రైతు, సాకేపూరు**

నాకున్న ఒకటిన్నర ఎకరాల్లో చెరకు పంట వెయ్యడానికి 70 వేలు అవుతుంది. ఆదాయం 50 వేలు కూడా రావడం లేదు. పంట వేసి నష్ట పోవాల్సి వస్తోంది. విత్తనం , కూలీ, ఎరువులు రేటు, పురుగుల మందు రేటు పెరిగింది. 760 కేజీలు బెల్లం అమ్మితే రూ.21వేల రాబడి వస్తోందని, కనీసం 33 వేలు వస్తే తప్ప తమకు గిట్టుబాటు కాదని తెలిపారు. రైతు భరోసా అందడం లేదు. ఇద్దరు పిల్లలు ఉన్నారు అమ్మ ఒడి రావడం లేదు. టిడిపి అధికారం వచ్చాక చెరుకు రైతుల్ని ఆదుకోండి.

లోకేష్ స్పందన: చెరుకు రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కనీస మద్దతు ధర లేక మీరు పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. వైసిపి ది రైతు వ్యతిరేక ప్రభుత్వం. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుల మందు కారణంగా రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయానికి సాయం అందించడం నా బాధ్యత. టీడిపి అధికారం వచ్చిన వెంటనే చెరుకు రైతుల సమస్యల పై ప్రత్యేక దృష్టి పెడతాం. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందిస్తాం. కౌలు రైతులను ఆదుకుంటాం.

**సిమెంట్, ఇసుక ధరలు పెరగడం వల్ల పనుల్లేవు : పఠాన్ హయత్ ఖాన్, తాపీ మేస్త్రీ, బేలుపల్లి**

సిమెంట్, ఇసుక ధరలు ఆకాశాన్నంటడంతో నిర్మాణాలు తగ్గిపోయాయి. దీంతో చాలా మంది తాపీ మేస్త్రీలు, కూలీలు ఉపాధి పోగొట్టుకున్నారు. సిమెంట్ రూ.170 నుండి రూ.440కి పెరిగింది. ఇసుక సమస్య వెంటాడుతోంది. గతంలో వెయ్యి రూపాయలు ఉన్న ట్రక్కు ఇసుక ధర ఇప్పుడు రూ.5 వేలు అయింది. రూ.5 వేలు పెట్టి కొన్నా నాణ్యమైన ఇసుక దొరకడం లేదు. ఇక్కడి ఇసుకనంతా బెంగళూరు తరలిస్తున్నారు. శివాడి చెరువులో ఇసుకను తవ్వుకోనివ్వకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిలిపేశారు. దీంతో జేడి నెల్లూరు నుండి ఇసుక కొనుగోలు చేయడం వల్ల ఎక్కువ బాడిగ తీసుకుంటున్నారు.

**లోకేష్ స్పందన:** పాత ఉచిత ఇసుక విధానం తీసుకొస్తాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉన్న నిధులు కూడా ప్రభుత్వం పక్క దారి పట్టించింది. వైసిపి నాయకులు ఇసుక అక్రమ రవాణా ద్వారా వేల కోట్లు సంపాదిస్తున్నారు. భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉంది. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటాం.

**భూముల రీసర్వే సరిహద్దు రాళ్లను పరశీలించిన లోకేష్**

పలమనేరు నియోజకవర్గం నక్కపల్లి గ్రామంలో వైసిపి ప్రభుత్వం తలపెట్టిన భూముల రీసర్వే సరిహద్దు రాళ్ళను పరిశీలించిన యువనేత నారా లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ భూ సర్వే తరువాత భూమి తక్కువ చేసి చూపిస్తున్నారు. బలవంతంగా పాస్ బుక్ చేతిలో పెడుతున్నారు. ఏమైనా సమస్య ఉంటే అర్జీలు ఇవ్వండి అని చెప్పి



వెళ్లిపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న భూమి ఎలా తగ్గుతుంది. అధికారుల చుట్టూ తిరిగే ఆర్థిక స్తోమత మాకు లేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.

లోకేష్ స్పందన: రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీ సర్వే పేరుతో భారీ స్కాం జరుగుతుంది. మీ భూములు జగన్ రెడ్డి కొట్టేస్తున్నాడు. అది భూరక్ష కాదు జగన్ రెడ్డి భూ భక్ష. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తాం. ప్రజలు కష్ట పడి సంపాదించుకున్న భూమిని డ్రోన్ సర్వే పేరుతో వైసిపి ప్రభుత్వం దోచుకోవాలని చూస్తుంది. భూమి తగ్గింది అని చెప్పి, అధికారుల చుట్టూ తిరగమనడం దారుణం. మేము గెలిచిన వెంటనే జగన్ ప్రజల నుండి దోచుకున్న భూమి తిరిగి ప్రజలకి ఇస్తాం.

**ఎకరా బీడు భూమికి రూ.8 లక్షల ఆదాయం చూపించారు**

**-కురుడుమల్లి సుశీల, సాకేపూరు, బైరెడ్డిపల్లి మండలం**

అమ్మఒడి ఎందుకివ్వడంలేదని అడిగితే ఇన్‌కం సర్టిఫికేట్ అడుగుతున్నారు. ఇన్ కం సర్టిఫికేట్ కోసం వెళ్తే ఎకరం బీడు పొలానికి రూ.8 లక్షల ఆదాయం వస్తోందని ఇచ్చారు. ఎకరా బీడు పొలంలో 8 లక్షల ఆదాయం ఎక్కడైనా వస్తుందా.? అమ్మఒడి ఎగ్గొట్టడానికే తప్పుడు పత్రాలు జారీ చేస్తున్నారు.

**పశువుల దాణా కొనే పరిస్థితి లేదు: ఎస్.నారాయణ రెడ్డి, పిచ్చిగుంట్లపల్లి, బైరెడ్డిపల్లి మండలం**

గతంలో పశువుల దాణా రూ.6 వందలు ఉండేది. ఇప్పుడు రూ.1,600 ఉంది. ఎక్కువ శాతం వచ్చిన పాలకు కూడా లీటరుకు రూ.30లే ఇస్తున్నారు. పాదయాత్రలో రూ.4లు లీటరుకు బోనస్ ఇస్తామన్నారు. కానీ ఇవ్వలేదు. అమూల్ కు పాలు పోయాలని బెదిరిస్తున్నారు. పథకాలు తొలగిస్తామంటున్నారు. పట్టుకు కూడా ప్రభుత్వ ప్రోత్సాహం లేదు. టీడీపీ హయాంలో కేజీకి రూ.50లు అదనంగా ఇచ్చే వాళ్లు.

ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

# కొలమాసనపల్లిలో మహిళలతో యువనేత ముఖాముఖి



ఎన్నికలకు ముందు మహిళలకు కల్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే మోసంచేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ దుయ్యబట్టారు. యువగళం 6వరోజు పాదయాత్రలో భాగంగా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం కొలమాసనపల్లిలో మహిళలతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ...45సంవత్సరాలు వయస్సు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్లు ఇస్తామని చెప్పి, మోసం చేశారు. ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి, ఇవ్వడం లేదు. సంపూర్ణ మద్య నిషేధం అని హామీ ఇచ్చారు. కల్తీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలు బలిగొంటున్నారు. ఈ కల్తీ మద్యాన్ని జగన్ బినామీలే తయారుచేస్తున్నారు. ఆంధ్రాగోల్డ్, ప్రెసిడెంట్ మెడల్ అనే పేర్లు పెట్టి మోసం చేస్తున్నారు. అనేక మంది మహిళలు నాతో మాట్లాడుతూ కల్తీ మద్యం తాగి 8నెలల్లో తమ భర్తలు చనిపోయారని కన్నీరుమున్నీరయ్యారు. జగన్ ప్రభుత్వం తయారు చేసే మద్యాన్ని ల్యాబ్ లో టెస్ట్ చేపిస్తే..అది పూర్తిగా విషతుల్యం అని రిపోర్టులు వచ్చాయి. ఏపీలో అమ్మే పురుగుల మందులు పనిచేయడం లేదు. జె-బ్రాండ్ల మద్యం మాత్రం పురుగుల మందుల్లా పనిచేస్తున్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నులను సరిచేసి, నిత్యావసర ధరలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటాం.

**దిశ చట్టం ఏమైంది జగన్ రెడ్డీ?**

దిశ చట్టంతో మహిళలపై దాడులు, అత్యాచారాలు చేస్తే 21 రోజుల్లో ఉరిశిక్ష వేయిస్తానని అన్నాడు. అసలు ఆ చట్టమే లేదు..కానీ దిశ స్కూటర్లు, పోలీసు స్టేషన్లు పెట్టారు. దిశచట్టం కింద మహిళలపై ఇప్పటి వరకు జరిగిన ఏ సంఘటనలోనూ దిశ చట్టం అమలు చేయలేదు. అబద్ధం చాలా తియ్యగా ఉంటుంది. నిజం కొంచెం చేదుగా ఉంటుంది. 2019ఎన్నికల్లో నోటికొచ్చిన విధంగా హామీలిచ్చి, ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాక్కున్నాడు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వాడు రాష్ట్ర మహిళలకు ఏం న్యాయం చేస్తాడు? కుప్పంలో చంద్రబాబు సొంత డబ్బులతో అన్నా క్యాంటీన్ పెడితే వైసీపీ వాళ్లు కూల్చేశారు. దాన్ని అడ్డుకున్నవారిలో ఆరుగురు మహిళలపై హత్యాయత్నం కేసులు పెట్టారు.

**చంద్రబాబు హయాంలోనే మహిళా సంక్షేమం**

చంద్రబాబు రూ.20వేలకోట్లు పసుపు,కుంకుమ కింద ఇచ్చారు. తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్, పండుగ కానుకలు ఇచ్చాం...నేడు అవేవీ లేవు. చంద్రన్న బీమా చాలా ముఖ్యమైన  పథకం. ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మేం దాన్ని ప్రారంభించాం. నరసరావుపేటలో ఓ గర్భిణీ నాతో మాట్లాడి తన భర్త చనిపోయాడని వాపోతే..ఆ సమయంలో చంద్రన్న బీమా అనే పథకాన్ని తెచ్చి ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకున్నాం. ప్రమాదంలో చనిపోతే రూ.5లక్షలు, సహజమరణమైతే రూ.2లక్షలు ఇచ్చాం. ఎన్నికల ముందు అన్ని పెంచుతామని జగన్ రెడ్డి హామీలిచ్చాడు. సంక్షేమ పథకాలు పెంచుతారనుకుంటే...ధరలు, పన్నులు, ఛార్జీలు పెంచారు. పెట్రోల్, డీజిల్ ధరలపై పన్నులు పెంచడంతో నిత్యావసర ధరలు పెరిగాయి. ఏపీకి, కర్నాటకకి ఒక్క లీటర్ పై ధర రూ.11 తేడా ఉంది.

**వైసిపి హయాంలో మహిళలపై పెరిగినదాడులు**

వైసిపి ప్రభుత్వంలో 900మంది మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగాయి. ఈ పరిస్థితులు మారాలంటే జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి. నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాలంటే, డ్వాక్రా సంఘాలు అభివృద్ధి



చెందాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలి. నాపై ఏ కేసులూ లేవు, నాకు వారంలో ఎటువంటి సెలవులు అవసరం లేదు. కోర్టుకెళ్లాల్సిన అవసరం లేదు. నిర్విరామంగా ప్రతిరోజు నడుస్తూనే ఉంటా అరాచకపాలనను అంతమొందించడానికి నేనుచేస్తున్న పాదయాత్రలో అడుగులో అడుగు వేసి సంఘీభావం తెలపండి.

**ముఖాముఖిలో మహిళలు అభిప్రాయాలు**

**వైసిపి నాయకులు మా భూమిని కబ్జాచేశారు:భారతి కల్లిపల్లి, మిట్టూరు పంచాయతీ**

మా భూమిని వైసీపీ నాయకులు కబ్జా చేశారు. పట్టాను కూడా ఫోర్జరీ చేసి మమ్మల్ని మోసం చేశారు. నా భర్త చనిపోతే వైఎస్ ఆర్ బీమా ఇస్తానని అన్నారు. ఇవ్వలేదు. రూ.5లక్షలు లోన్లు ఇస్తామని అన్నారు. ఇవ్వలేదు. బ్యాంకులో తీసుకున్న డ్వాక్రా రుణాలకు వడ్డీ మాఫీ చేస్తామన్నారు. వడ్డీ మాఫీ చేయకపోవడం వల్ల బ్యాంకు వాళ్లు రూపాయి యాభై పైసలు వడ్డీ వసూలు చేస్తున్నారు. రేకుల షెడ్డుకు కూడా ఇంటి పన్ను వసూలు చేస్తున్నారు. నా ఇంటిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

మహాలక్ష్మి, వై.సీ.బండ్లపల్లి: చేయూత పెన్షన్ల కోసం మా గ్రామంలోకి ఎమ్మెల్యే వెంకయ్య గౌడ్ వచ్చినప్పుడు అడిగితే మీరొచ్చి అడుగుతున్నారు..మీ మొగుళ్లు ఏమయ్యారని అడిగారు. ఆడవాళ్లను అవమానించేలా ఎమ్మెల్యే మాట్లాడతారు. ఆడవాళ్లు ఎందుకొస్తున్నారని అడిగిన వెంకట గౌడ, ఎవరి కడుపున పుట్టారు. ఓట్లకోసం వచ్చినప్పుడు ఆడవాళ్ల ఓట్లు అడగరా?

అరుణ దివ్యాంగురాలు, కరిడిమడుగు, పలమనేరు: ఏడాది క్రితం వరకూ సంఘమిత్రలో సభ్యురాలిగా ఉన్నా. గ్రామాల్లో ఓటీఎస్ చేయించాలని అధికారులు టార్గెట్ ఇచ్చారు. మా వాళ్లను అడిగితే పరిస్థితి వేరేలా ఉంటుందని వైసీపీ నాయకులు బెదిరించారు. దీంతో నేను అధికారులు ఇచ్చిన టార్గెట్ చేరుకోలేకపోయా. ఇచ్చిన టార్గెట్ చేయనిదానివి నీకెందుకు ఉద్యోగం అని అధికారులు అన్నారు. ఇప్పుడు నా ఉద్యోగం పోవడానికి కారణం వైసీపీ నాయకులే. దివ్యాంగురాలినైన నేను ఏ పని చేసుకుని బతకాలి?





**మద్య నిషేధం చేస్తామని మోసంచేశారు: బయ్యప్పగారిపల్లె గీత, పలమనేరు**

ఎన్నికల్లో గెలిచేందుకు మద్యపాన నిషేధం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. మద్యనిషేధం చేయకుండా ధరలు పెంచి మా భర్తలు సంపాదించే డబ్బులు లాగేసుకుంటున్నారు. కల్తీ మద్యం తాగి చాలా మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మద్య నిషేధం చేయాలనుకున్నప్పుడు ధరలు ఎందుకు పెంచాలి. షాపుల సంఖ్య ఒక్కసారి తగ్గించి. ఇక దాని ఊసెత్తడం లేదు. గ్రామాల్లో బెల్టు షాపులు ఎక్కువయ్యాయి.

**చర్మిత:** మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన జగన్ మాటతప్పారు. భర్త సంపాదన మద్యానికే పోతోంది. కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి లేదు. కుటుంబాలు సర్వనాశనం అవుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మద్యాన్ని నిషేధించండి.

**విజయకుమారి:** ఆటోలు, బస్సుల్లో వెళ్లాలంటే భయంగా ఉంది. మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయి. ప్రాణభయం అధికంగా ఉంది. స్వేచ్ఛగా రోడ్లపై మా పనులు మేం చేసుకునేలా రక్షణ చర్యలు తీసుకోండి.

**సరస్వతి:** నిత్యావసరాల ధరలు అధికంగా పెరిగాయి. పప్పు 60 నుండి 120, నూనె, గ్యాస్, ఇలా ఏదీ కొనలేని పరిస్థితి ఉంది. రేట్లు తగ్గించేందుకు చర్యలు తీసుకోండి. ఈ పాలనలో మహిళలకు భద్రత లేదు. మీరే భద్రతకు చర్యలు తీసుకోవాలి.

**శివాని, సర్పంచ్,పెద్దపంజాని మండలం: సచివాలయం శిలాఫలకంలో నా పేరు వేయలేదు. వీధిలైట్లు వేసే పరిస్థితి లేదు. నేను టీడీపీ నుండి గెలిచానని నాపై వివక్ష చూపిస్తున్నారు.**

**ఐశ్వర్య:** రేషన్ బళ్లవద్ద చాలా సమయం వృధా అవుతోంది. నిత్యావసరాల ధరలు తగ్గించాలి. రేషన్ బండి ఇంటివద్దకు రావడం లేదు. రేషన్ షాపు ఉంటే సమయం చూసుకుని వెళ్లేవాళ్లం. రేషన్ బండి కోసం పనులు మానుకోవాలి.

**జంగాల గ్రామ మహిళ:** మా పంచాయతీలో టీడీపీ గెలిచిందని ప్రభుత్వం ఏ పనులూ చేయడం లేదు. రోడ్లు వేయడం లేదు. కాల్వలు కూడా తవ్వించడం లేదు.

కొలమాసనపల్లి మహిళలు

**సత్తుబంట్లు :** మాకు రోడ్లు, డ్రైనేజీలు లేవు. చాలా ఇబ్బందులున్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదు. మురుగునీళ్లు ఇళ్ల ముందే ఉంటున్నాయి. ఆసుపత్రికి పోవాలంటే 5కిలోమీటర్లు నడకన పోవాల్సివస్తోంది.

**పార్వతి:** గతంలో పేదింటిబిడ్డలు చంద్రన్న పెళ్లికానుక ఇచ్చేవారు. ఇప్పుడు ఆపేశారు. రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుంటే ఇవ్వలేదు. కేవలం టీడీపీ వాళ్లమనే కక్షసాధిస్తున్నారు. చంద్రబాబు పాలనలో పెళ్లికానుక, రేషన్ సజావుగా అందేవి.

**ఏకవీధి మహిళలు:** ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి మా వీధిలో రోడ్డు, కాల్వ, నీరు లేదు. సౌకర్యాలు కావాలని ఎమ్మెల్యే దగ్గరకి వెళితే మూసుకుని పోండి అని ఎమ్మెల్యే తిట్టారు. సచివాలయంలో అడిగితే ఏం పట్టించుకోవడం లేదు. అమ్మఒడి పడలేదని సచివాలయానికి వెళితే మీరు టీడీపీ వారు కదా అన్నారు. మండల కార్యాలయానికి వెళ్లినా పట్టించుకోలేదు. టీడీపీ వచ్చాక మీరే మమ్మల్ని ఆదుకోవాలి.



**నిరుద్యోగ భృతిని లేకుండా చేశారు : ప్రియ, టి.వడ్డెర గ్రామం**

జగన్ యువభేరీ సభలతో యువతను ఉద్ధరిస్తానని చెప్పాడు. నమ్మి ఓట్లేస్తే నోటిఫికేషన్లు లేకుండా చేశాడు. రూ.2 నిరుద్యోగ భృతిని రద్దు చేశారు. వేరే ప్రదేశాలకు ఉద్యోగాలకు వెళ్లాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. స్థానికంగా ఉద్యోగాలు లభిస్తే యువతులకు మంచి చేసిన వాళ్లు అవుతారు. ఉద్యోగాలు తీసుకురావడం జగన్ కు చేతకాదు..చంద్రబాబు వస్తేనే పరిశ్రమల వచ్చి ఉపాధి లభిస్తుంది.

